మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 03 | కర్నూలు | ఆదివారం ఫిబ్రవరి 08 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi



విలేకరులు కావలెను

శ్రీచక్ర

మీ..

డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్

9848334101

8333000509


# అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ భవనానికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన




అమరావతి, ఫిబ్రవరి 7(శ్రీచక్ర) : ఏపీ రాజ ధాని అమరావతి.. ప్రపంచస్థాయి క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా రూపుదిద్దుకునే దిశగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చరిత్రాత్మక ముందడుగు వేశారు. శనివారం తుళ్లూరు మండలం ఉద్ధండరాయునిపాలెంలో 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి పునాదిరాయి పడింది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ముఖ్య మంత్రి చంద్రబాబు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' ప్రాజెక్ట్ రాష్ట్రానికి, దేశానికి మైలురాయిగా నిలవనుంది. భారతదేశంలోనే మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌కు అమరావతి వేదిక కానుంది.క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సార్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ఫైనాన్స్ వంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, ఉత్పత్తులు, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ విస్తృత అవకాశాలు ఉంటాయి. ప్రపంచంలోనే అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలబెట్టాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఈ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకోసిస్టమ్ విస్తరణ, లక్షలాది మంది యువతకు అధునాతన నైపుణ్య శిక్షణ అందుబాటులోకి వస్తాయి. ఆగస్టు నాటికి భవన నిర్మాణం పూర్తిచేసి, డిసెంబర్‌లోపు క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.క్వాంటమ్ టెక్నాలజీ ద్వారా సామాన్యుడి జీవితంలో గణనీయమైన మార్పులు వస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తంచేసింది.దీంతోఫార్మా రంగంలో పరిశోధనలు వేగవంతం కానున్నాయి. వ్యవసాయంలో వాతావరణ అంచనాలు, నీటి వినియోగం, దిగుబడి అంచనాలు కచ్చితంగా ఉండటం, బ్యాంకింగ్ డిజిటల్ లావాదేవీల భద్రత పెరగడం వంటి అనేక ప్రయోజనాలు లభించనున్నాయి. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రపంచంలోని బోస్టన్, సింగపూర్, షాంఘై వంటి క్వాంటమ్ కేంద్రాలతో సమానంగా నిలవనుంది. భవిష్యత్తులో అమరావతి.. క్వాంటమ్ కంప్యూటర్ల తయారీకి ప్రపంచ కేంద్రంగా మారనుందని ప్రభుత్వ వర్గాలు ధీమా వ్యక్తం చేశాయి. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో క్వాంటమ్ కంప్యూటర్ సెంటర్‌ను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది.క్వాంటమ్ వ్యాలీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహా ఏపీ మంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్, తాడికొండ ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు




నంద్యాల,ఫిబ్రవరి7(శ్రీచక్ర) : శ్రీశైలంశ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో నుంచి మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాల కు సీఎం చంద్రబాబును ఆహ్వానించారు ఆలయ అధికారులు. శనివారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ ఛైర్మన్ రమేశ్ నాయుడు, ఈవో శ్రీనివాసరావులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను అందజేశారు అర్చక స్వాములు. రేవటి నుంచి బ్రహ్మోత్సవాలు.. శ్రీశైలంలో రేవటి(ఫిబ్రవరి 8) నుంచి ఈనెల 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 11 రోజుల పాటు ఘనంగా జరగనున్నాయి. గతేడాది కంటే ఈ సంవత్సరం ఎక్కువ మంది భక్తులు తరలివచ్చే అవకాశముందని ఆలయ అధికారులు అంచనా వేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఈ నెల 13 నుంచి నాలుగు రోజుల పాటు ప్రతి భక్తునికి ఉచితంగా లడ్డూ ప్రసాదం అందించనున్నట్లు ఈవో తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మొత్తం 40 లక్షల లడ్డూ ప్రసాదాలు తయారు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఈనెల 14, 15న టోల్ గేట్ల వద్ద టోల్ ఫీజు లేకుండా వాహనాలను అనుమతిస్తున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా.. రోజుకు మూడు స్లాట్లలో మాత్రమే వీఐపీ దర్శనాలకు అనుమతిస్తామని తెలిపారు. భక్తుల రద్దీ కారణంగా రేపటి నుంచి 20వ తేదీ వరకు మల్లికార్జున స్వామివారి స్పర్శ దర్శనం నిలిపివేస్తున్నట్టు ఈవో శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర

**పథకాన్ని నీరుగారుస్తున్న కేంద్ర బిజెపి**

**ఎపి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**





తిరుపతి,ఫిబ్రవరి7(శ్రీచక్ర) :మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోటపోలూరు పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిన మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నీరుగారుస్తుందని,పేదల కడుపు కొట్టేందుకే పథకం పేరు మార్చి 125 రోజులు పెంచుతున్నట్లు బూటకపు మాటలు చెబుతున్నారని తెలిపారు. 8 గంటల ఉన్న పనిని 12 గంటలు చేశారని, పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం,కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తామని చెప్పడం పేద ప్రజలకు ద్రోహం చేసినట్లు కాదా అని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు ఆచరణలో పెట్టాయని తెలిపారు.గ్రామాలలో గుడులు, బడులు లేకపోయినా బెల్ట్ షాపులు మాత్రం అధికంగా ఉన్నాయని,రాష్ట్రంలో రహదారులు అధ్వానంగా తయారయ్యాయని,రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అనారోగ్యంతో ఉందని తెలిపారు.మళ్లీ మన అందరి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అటు దేశం అభివద్ధి పథంలో దూసుకుపోతుందని వైయస్ షర్మిల తెలియజేశారు.పై కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురువం బాబు,కాంగ్రెస్ పార్టీ ' మావుదూరు వెంకటాచలపతి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జీలు, మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యి కేసులో క్లీన్చిట్ ఎవరిచ్చారు.. జగన్‌కు కేంద్ర మంత్రి సూటిప్రశ్న



తిరుపతి, ఫిబ్రవరి 7(శ్రీచక్ర) : టీటీడీ కల్తీ నెయ్యి కేసులో బీజేపీ సరిగ్గా స్పందించటం లేదని చెప్పటం సరి కాదని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నేతల్లా తాము అమ్మనా బూతులు తిట్టాలా అని ప్రశ్నిం చారు. కల్తీ నెయ్యి విషయంలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. భోలేబాబాకు అసలు పాల ఉత్పత్తి లేదని, పాలు సేకరించలేదని, డెయిరీ లేదని.. కానీ సింథటిక్ నెయ్యి చేశారని విమర్శించారు. జగ న్ క్లీన్‌చిట్ ఇచ్చినట్టు చెప్తున్నారని.. కానీ ఎవరిచ్చారో చూపించాలని కేంద్ర మంత్రి సవాల్ విసిరారు.వారికి శిక్ష తప్పదు..: టీటీడీలో టెండర్ల నిబంధనలలో పెద్దఎత్తున మార్పులు చేశారని శ్రీనివాస వర్మ ఆరోపించారు. ఆ నెయ్యితోనే స్వామి వారికి దీపం పెడతారని, హారతి ఇస్తారని.. అలాంటి నెయ్యిని కల్తీ చేశారని ఆయన అన్నారు. 2022 లోనే రిపోర్ట్ ఇస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అర్హత లేనివారికి ఎలా నెయ్యి కాంట్రాక్టు ఇస్తారని నిలదీశారు. ఒక లీటరు పాలు కూడా సేకరించని వారికి నిబంధనలను మార్చేసి ఎలా కాంట్రాక్ట్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతువుల కొవ్వు కలిసిందని ఎన్డీడీబీ రిపోర్ట్ ద్వారా బయట పడిందన్నారు. సిట్ తుది నివేదికలో ఆ రిపోర్టును ట్యాంపరింగ్ చేసి అలాచేసిన వారికి శిక్ష తప్పదని మంత్రిశ్రీనివాస హెచ్చరించారు.

**సంపూర్ణ సహకారం.. :** దేశంలో ఎక్కడ చూసినా హైవేలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి తెలిపారు. కొత్తగా 7 హైస్పీడ్ కారిడార్‌లను కేంద్రం ప్రకటించిం దని, ఏపీ నుంచి 3 కారిడార్‌లు ఏర్పాటు కానున్నాయని చెప్పారు. పోలవరం పూర్తి చేసేందుకు కేంద్రం పూర్తి సహాయ సహకారాలు అందిస్తోందని ఆయన హామీ ఇచ్చారు. నేతలు చేస్తున్నారని విమర్శించారు. కోకో జీడిపప్పు, కొబ్బరి ఉత్పత్తులకు బడ్జెట్‌లో ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించామని తెలిపారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎప్పుడూ ముందుంటుందని శ్రీనివాస స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో ఏకో టూరిజం అభివృద్ధికి కృషి

- కేరళ తరహాలో హౌజ్ బోట్ల నిర్మాణం
- పర్యాటక రంగానికి బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యం
- నంది అవార్డులపై త్వరలోనే నిర్ణయం
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి





రాజమండ్రి,ఫిబ్రవరి7 (శ్రీచక్ర) డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆలోచన మేరకు రాష్ట్రంలో ఏకో టూరిజం అభివృద్ధి చేస్తున్నాం.. సినిమా టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాజమండ్రిలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పర్యాటక రంగానికి బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం సుమారు రూ.150 కోట్ల పెట్టుబడులు ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. సినిమా రాష్ట్రానికి కొత్త గుర్తింపు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇక, కేరళ మోడల్‌ను అనుసరిస్తూ రాజమండ్రి, విజయవాడ నగరాల్లో హౌస్ బోట్లను ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉందని కందుల దుర్గేష్ తెలిపారు.




అమరావతి, ఫిబ్రవరి 7: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో ఉపయోగించిన నకిలీ నెయ్యి వివాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక వీడియో విడుదల చేశారు. సోషల్ మీడియా మాధ్యమం 'ఎక్స్' ఖాతాలో సదరు వీడియో పోస్ట్ చేశారు. తిరుమల లడ్డూ తయారీకి ఉపయోగించిన కల్తీ నెయ్యి అంశంపై సీబీఐ సిట్ దర్యాప్తు నివేదికల గురించి పవన్ ఈ వీడియోలో వివరించారు.పట్టాలు తప్పిన చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ రైలుఈ అంశం రాజకీయాలకు లేదా ఏ మతాన్నీ లక్ష్యంగా చేసుకోవడానికి సంబంధించినది కాదన్న పవన్.. ఇది విశ్వాసం, జవాబుదారీతనానికి సంబంధిం చినదని అన్నారు. ఈ విషయంలో ప్రమేయం ఉన్నవారిని చట్ట ప్రకారం జవాబుదారీగా చేస్తారని.. న్యాయం జరిగే వరకూ ఎన్డీఏ ప్రభుత్వం ఈ విషయాన్ని కొనసాగిస్తుందని పవన్ తన వీడియో సందేశంలో పేర్కొన్నారు.

# సంపాదకీయం

## ఎప్‌స్టీన్ ఫైల్స్.. అంతులేని కథ

ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం సెగలు ఇప్పుడు ఒక్కొక్క దేశాన్ని తాకుతున్నాయి.. అమెరికాలో సంచలనం సృష్టించిన జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసులోని రహస్య పత్రాలను 'ఎప్‌స్టీన్ ఫైల్స్' అంటున్నారు. ఇటీవల అమెరికా ప్రభుత్వం ఈ పత్రాలను బహిర్గతం చేయడంతో ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఎప్‌స్టీన్ అమెరికన్ బిలియనీర్. మైనర్ బాలికలను లైంగిక అక్రమ రవాణా చేసినట్లు నిర్ధరణ అయింది. 2019లో ఎప్‌స్టీన్ జైలులో ఉండగానే ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సేకరించిన కోర్టు పత్రాలు, సాక్ష్యాలు, విమాన ప్రయాణ వివరాలు, కాంటాక్ట్ లిస్టులను ప్రభుత్వం విడతల వారీగా విడుదల చేస్తూ వస్తోంది.అమెరికా, బ్రిటన్ ఇలా ఎన్నో దేశాలను వణికిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లోని కుబేరుల్ని సైతం షేక్ చేస్తున్న అంశం ఎప్‌స్టీన్ ఫైల్స్. చాలా ఏళ్లుగా ఈ విషయంలో చర్చ జరుగుతూనే ఉన్న.. ఇటీవల వరుసగా ఇందులోని విషయాలు బయటకు వచ్చాయి. అప్పటివరకు వీటి గురించి బహిరంగంగా మాట్లాడని సెలబ్రిటీలు, సెలబ్రిటీలు భార్యలు కూడా ఇప్పుడు మాట్లాడుతున్నారు. ఇప్పుడు ఈ రొచ్చు బాలీవుడ్‌కి తాకింది. హిందీ సినిమాకు చెందిన ఇద్దరి పేర్లు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉన్నాయంటూ ప్రచారం జరుగుతోంది. వారే దర్శక నటుడు అనురాగ్ కశ్యప్, దీపక్ చోప్రా. దీంతో ఇప్పుడు బాలీవుడ్‌లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.ఎప్‌స్టీన్‌కు సంబంధించిన ఓ ఈవెంట్ కోసం అనురాగ్ కశ్యప్ 2017లో బీజింగ్ వెళ్లారంటూ పుకార్లు వచ్చాయి. వీటిపై అనురాగ్ కశ్యప్ స్పందించి ఖండించారు. "వక్తగా నాకు నెలకు చాలా ఆహ్వానాలు వస్తుంటాయి. అరుదుగా వాటిపై స్పందిస్తుంటా. అయితే నా జీవితంలో ఇప్పటివరకూ బీజింగ్ వెళ్లలేదు" అని క్లారిటీ ఇచ్చేశారు. ఇక దీపక్ చోప్రా మాట్లాడుతూ నేనెప్పుడూ నేరపూరిత కార్యకలాపాల్లో భాగం కాలేదు. ఎప్‌స్టీన్‌తో నా పరిచయం పరిమితమైనది. వివాదాస్పద లైంగిక నేరాల ఘటనతో నాకు సంబంధం లేదు అని చెప్పేశారు.అయితే ఈ పత్రాల్లో ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తుల పేర్లు ఉండటం కలకలం రేపుతోంది. అయితే, ఒక వ్యక్తి పేరు ఈ ఫైల్స్‌లో ఉన్నంత మాత్రాన అతను నేరం చేసినట్లు కాదు. కొందరు కేవలం ఆయనకు తెలిసిన వారు, లేదంటే ఆయన విమానంలో ప్రయాణించిన వారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఫైల్స్‌ను పూర్తిగా విడుదల చేసేందుకు ఉద్దేశించిన బిల్లుపై ఇటీవల సంతకం చేశారు. దీనివల్ల దాదాపు 30 లక్షల పేజీల డాక్యుమెంట్లు, 2 వేల వీడియోలు బయటకు వచ్చే అవకాశం ఉంది. అప్పుడు ఇంకా చర్చ జరుగుతుం ప్రభుత్వాన్ని తాకాయి. ఇప్పటికే ఎప్‌స్టీన్‌తో సంబంధాలపై బిల్‌గేట్స్ స్పందించి.. బాధితులకు క్షమాపణలు చెప్పగా.. ఇప్పుడు బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ అందరికీ సారీ చెప్పారు. ముఖ్యంగా ఎప్‌స్టీన్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు ఎదుర్కొంటున్న పీటర్ మాండెల్సన్‌ను గతంలో అమెరికాకు బ్రిటన్ రాయబారిగా నియమించినందుకుగాను ఆయన పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. ఎప్‌స్టీన్ బాధితులకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ క్షమాపణలు తెలిపారు.అమెరికాలో బ్రిటన్ రాయబారి వంటి అత్యంత కీలకమైన పదవిని పీటర్ మాండెల్సన్‌కు కట్టబెట్టడం అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. అయితే మాండెల్సన్ తనవద్ద అబద్ధాలు చెప్పి ఆ పదవిని దక్కించుకున్నారని ప్రధాని కీర్ స్టార్మర్ ఆరోపించారు. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకు అంతగా పరిచయం లేని వ్యక్తి అని, అతనితో ఎలాంటి లోతైన సంబంధాలు లేవని మాండెల్సన్ నమ్మించారని ప్రధాని వెల్లడించారు. ఆయన మాటలను నమ్మి చేసిన నియామకం ఇప్పుడు ప్రభుత్వానికి తలవంపులు తెచ్చిందని స్టార్మర్ అంగీకరించారు.పీటర్ మాండెల్సన్ 2024 డిసెంబరులో రాయబారిగా బాధ్యతలు చేపట్టారు. అయితే 2008లోనే ఎప్‌స్టీన్ లైంగిక నేరాల కేసులో దోషిగా తేలినప్పటికీ.. మాండెల్సన్ ఆయనతో స్నేహాన్ని కొనసాగించినట్లు కొన్ని ఈమెయిల్స్, మరికొన్ని పత్రాలు బయటకు వచ్చాయి. ఇలా వీరిద్దరి మధ్య ఉన్న సంబంధంలోని చీకటి కోణాలు వెలుగులోకి రావడంతో స్టార్మర్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెరిగింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే గతేడాది సెప్టెంబరులో ప్రధాని కీర్ స్టార్మర్ పీటర్ మాండెల్సన్‌ను పదవి నుంచి తొలగించారు.అమెరికా ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మరిన్ని పత్రాలు మాండెల్సన్ చుట్టూ ఉచ్చును మరింత బిగించాయి. 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభం సమయంలో బ్రిటన్ ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని అత్యంత సున్నితమైన సమాచారాన్ని మాండెల్సన్ ఎప్‌స్టీన్‌తో పంచుకున్నట్లు ఈ పత్రాలు తెలుపుతున్నాయి. దేశ ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఒక లైంగిక నేరగాడితో సమాచారాన్ని పంచుకోవడం బ్రిటన్ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. కేవలం స్నేహం మాత్రమే కాకుండా.. వీరి మధ్య ఆర్థిక లావాదేవీలు కూడా జరిగినట్లు ఆధారాలు లభ్యం అయ్యాయి.2003-2004 మధ్యకాలంలో పీటర్ మాండెల్సన్, ఆయన భాగస్వామి రీనాల్డో అవిలా ద సిల్వాకు సంబంధించిన బ్యాంకు ఖాతాలకు ఎప్‌స్టీన్ సుమారు 75 వేల డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 63 లక్షలకు పైగా) మేర చెల్లింపులు చేశాడని వెల్లడి అయింది. ఇంతటి నేర చరిత్ర ఉన్న వ్యక్తితో ఆర్థిక సంబంధాలు కలిగి ఉండి కూడా, రాయబారిగా కొనసాగడం బాధితులను మరింత ఆవేదనకు గురిచేసిందని ప్రధాని పేర్కొన్నారు.ఎప్‌స్టీన్ ఫైళ్లలో విడుదలైన నగ్న ఫోటోలు, వీడియోలు బ్లర్ చేయకుండా చాలా రోజులుగా ఆన్‌లైన్‌లో ఉన్నాయి. ఈ తప్పు గురించి అమెరికా అధికారులను ముందే హెచ్చరించినా, ఆ కంటెంట్ కొన్ని రోజుల పాటు ఆన్‌లైన్‌లోనే ఉండిపోయింది. దీంతో బాధితులకు భర్తీ చేయలేని నష్టం కలిగింది' అని న్యాయవాదులు అంటున్నారు.ఎప్‌స్టీన్ బాధితులైన అనేక మందిని గుర్తించగలిగే సమాచారం కలిగిన వేలాది పత్రాలలో భాగమని న్యాయవాదులు చెబుతున్న ఫైల్స్‌ను వెరిఫై పరిశీలించింది.

## ఈ నెల 9 నుంచి 11 వ తేదీ వరకు ఏపీపీఎస్సీ పరీక్షలను సజావుగా నిర్వహించాలి

### డిఆర్వో వెంకట నారాయణమ్మ




కర్నూలు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర): ఈ నెల 9 నుంచి 11 వ తేదీ వరకు ఏపీపీఎస్సీ పరీక్షలను సజావుగా నిర్వహించాలని డిఆర్వో వెంకట నారాయణమ్మ అధికారులకు సూచించారు.శనివారం కలెక్టరేట్ లో ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో డిఆర్వో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూఈ నెల 9 నుంచి 11 వ తేదీ వరకు ఏపీపీఎస్సీ కి సంబంధించి ఏపీ ఫారెస్ట్ సబ్-ఆర్డినేట్ సర్వీస్‌లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఒ అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ (మెయిన్స్), థానేదార్, ఏపీ ఎండో మెంట్స్ సబ్-ఆర్డినేట్ సర్వీస్‌లో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్?ఎఎ వ్రాత పరీక్షలను ఆఫ్‌లైన్ విధానం /ాఓఖీ ఆధారిత (ఆబ్జెక్టివ్ టైప్) రూపంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కర్నూలు జిల్లాలో 7 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. మొత్తం 9,958 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. సిబ్బంది నియామకం, భద్రతా ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా బ్యాకప్, తాగునీటి సౌకర్యం, కూర్చునే ఏర్పాట్లు, అలాగే ంఖఖూఅ మార్గదర్శకాలను కఠినంగా పాటించడం వంటి అంశాలపై దృష్టి సారించాలని డిఆర్వో ఆదేశించారు.ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు ఉదయం 8.00 నుండి 8.45 గంటల వరకు, అదనంగా 15 నిమిషాల గ్రేస్ పీరియడ్‌తో 9.00 గంటల వరకు, మధ్యాహ్నం 1.00 నుండి 1.45 గంటల వరకు, అదనంగా 15 నిమిషాల గ్రేస్ పీరియడ్‌తో 2.00 గంటల వరకు జరుగుతాయని, గ్రేస్ పీరియడ్ ముగిసిన తరువాత ఎవరినీ అనుమతించరని తెలిపారు. పూర్తి పరీక్ష సమయం ముగిసే వరకు ఎవరూ పరీక్ష హాలును విడిచి పెట్టరాదని తెలిపారు. టాబ్లెట్లు, ఐప్యాడ్లు, రైటింగ్ ప్యాడ్లు, హ్యాండ్‌బ్యాగులు, కాగితాలు, పుస్తకాలు, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ / డిజిటల్ వాచ్‌లు, కాలిక్యులేటర్లు (ఏ విధమైనవి అయినా) మరియు సమాచారాన్ని నిల్వ చేయగల / పంపగల / స్వీకరించగల ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష హాలులోకి తీసుకురావడం నిషేధం అని తెలిపారు.కేవలం అనలాగ్ చేతి గడియారాలు మాత్రమే అనుమతించబడతా యన్నారు. అంధత్వం, లోకోమోటర్ వైకల్యం (రెండు చేతులు ప్రభావితమైన వారు ? ః౦) మరియు సెరెబ్రల్ పాల్సీ వర్గానికి చెందిన బెంచ్‌మార్క్ వైకల్యాలున్న అభ్యర్థులకు అవసరమైతే స్క్రైబ్ / రీడర్ / ల్యాబ్ అసిస్టెంట్ సౌకర్యం కల్పించబడుతుం దన్నారు. అదనంగా, పరీక్షలకు సంబంధించిన సమాచారం కోసం కలెక్టరేట్, కర్నూలులో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ (ల్యాండ్‌లైన్ నెం. 08518-277305) కు ఫోన్ చేసి సంప్రదించవచ్చని డిఆర్వో తెలిపారు. సమావేశంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివరాముడు, కల్లూరు, కర్నూలు రూరల్ మరియు కర్నూలు అర్బన్ మండలాల తహసీల్దార్లు, పోలీస్,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కింద కూలీలకు పనులు కల్పించాలి

**పశువుల షెడ్ల నిర్మాణంలో పురోగతి తీసుకొని రావాలి**

**ఇండివిడ్యువల్ సోక్ పిట్స్, కాంపోస్ట్ పిట్స్ పనులను ఈ నెల 28వ తేదీ లోపు పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**






కర్నూలు, ఫిబ్రవరి 07 (శ్రీచక్ర): ఉపాధి హామీ కింద పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఎంపిడిఓ లను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల పురోగతి అంశం పై జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కింద కూలీలకు పనులు కల్పించాలన్నారు.. కుటుంబానికి సగటున 100 రోజుల ఉపాధి కల్పనలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. కూలీలకు అందించే సగటు వేతనం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గోకులం పథకం కింద చేపడుతున్న పశువుల షెడ్ల నిర్మాణ పనులలో తుగ్గలి, హాలగుంద, పెద్దకడబూరు, ఓర్వకల్, సి.బెళ్గల్, నందవరం మండలాలు చాలా వెనుకబడి ఉన్నాయని, నిర్మాణ పనుల్లో జాప్యం చేయకుండా పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు. ఇండివిడ్యువల్ సోక్ పిట్స్, కాంపోస్ట్ పిట్స్ పనులను ఈ నెల 28వ తేదీ లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. పూర్తి చేసిన పనుల పురోగతి వివరాలను యాప్ లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలన్నారు. మ్యాజిక్ డ్రైన్ లాంటి నిర్మాణాలు చేయడం వల్ల మురుగునీరు నిల్వ ఉండకుండా దోమల బెడద తగ్గి, డెంగ్యూ వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. డెంగ్యూ కేసులు ఎక్కువగా ఉన్న మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఇలాంటివి చేపట్టాలన్నారు.ముఖ్యమంత్రి అనంతపురాన్ని హార్టికల్చర్ హబ్‌గా మార్చినట్లుగానే, నీటి పారుదల ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంతాన్ని కూడా హార్టికల్చర్ హబ్‌గా మార్చాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఈ ఏడాదికి ఉద్యాన శాఖకు 20,000 హెక్టార్ల లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. రాబోయే మూడు ఏళ్లలో 65,000 హెక్టార్లలో తోటల పెంపకం చేపట్టాలని లక్ష్యంగా పెట్టారన్నారు.. అందుకోసం ప్రతి మండలంలో కనీసం 2,000 హెక్టార్లను లక్ష్యంగా పెట్టుకోవాలని ఎంపిడిఓ లకు సూచించారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ చేసే సమయంలో డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం ఖచ్చితంగా ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొక్కల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. నర్సరీలతో నేరుగా మాట్లాడి మొక్కలను రిజర్వ్ చేసుకోవాలన్నారు. వచ్చే 15 రోజుల్లో ఏ రకమైన మొక్కలు కావాలి, ఎంత పరిమాణంలో కావాలి అనే డేటాను సిద్ధం చేయులన్నారు. డ్వామా పిడి , ఓఖఆూలు అందరూ సమన్వయంతో పని చేసి, ఈ ప్రక్రియ ఎక్కడా ఆగకుండా సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాణిజ్య పరంగా మంచి లాభాలు ఇచ్చే జాస్మిన్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహించాలన్నారు. మామిడి, అరటి, స్వీట్ ఆరెంజ్ వంటి రొటీన్ పంటలతో పాటు సీతాఫలం, నేరేడు, రేగు వంటి పంటలను కూడా సాగు చేయాలన్నారు. కోసిగి, మద్దికెర లాంటి ప్రాంతాల్లో సీతాఫలం, నేరేడు, రేగు సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఫామ్ పాండ్స్ నిర్మాణంలో పురోగతి తీసుకొని రావాలన్నారు.. మద్దికెర ఈస్ట్ పనుల పురోగతి తక్కువ ఉండటం పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. నిర్మాణాల పనులన్నింటినీ మార్చి 31 లోపు పూర్తి చేయాలన్నారు. ప్రతి 10 రోజులకు ఒకసారి పురోగతిపై నివేదిక ఇవ్వాలన్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే లో ఆదోని మండలం కేవలం 34% మాత్రమే పూర్తి చేయడం ఏంటని కలెక్టర్ ఎంపిడిఓ ను ప్రశ్నించారు. పని తీరు మెరుగుపరిచి పురోగతి తీసుకొని రావాలన్నారు.. వాట్సాప్ క్యాంపెయిన్, హౌస్‌హోల్డ్ ఈ కెవైసి, ఖ4 కార్యక్రమంలో కూడా పురోగతి తీసుకొని రావాలన్నారు. సమావేశంలో డ్వామా పిడి మాధవిలత, ఏపిఓ లు, ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాల్లో రసీదులు తప్పనిసరిగా ప్రజలకు ఇవ్వండి.

**రసీదులు పొందడం ప్రజల హక్కు : తహసీల్దార్ సుధీర్ రెడ్డి**

**ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ ఎంత అనేది ప్రజలకు తెలియాలి అంటే రసీదు ముఖ్యం : డీవీఎంసి మెంబెర్ గుత్తి త్యాగరాజు**



వరదయ్యపాలెం, ఫిబ్రవరి 07(శ్రీచక్ర):ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిగా చేరాలంటే క్షేత్రస్థాయిలో పారదర్శకత అత్యంత అవసరం. ఈ నేపథ్యంలో ప్రతి రేషన్ దుకాణదారు లబ్ధిదారులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని తహసీల్దార్ సుధీర్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడం స్వాగతార్హం.రేషన్ తీసుకున్న ప్రతిసారి రసీదు అందినప్పుడే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ఎంత, ఏ విధంగా లబ్ధిదారుడికి చేరుతుందో ప్రజలకు స్పష్టంగా తెలుస్తుందని డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు పేర్కొన్నారు. రసీదు అనేది కేవలం కాగితం కాదు? అది లబ్ధిదారుడి హక్కుకు ఆధారం, ప్రభుత్వ సంక్షేమానికి అద్దం లాంటిదని అన్నారు.ప్రభుత్వ ఆశయాలు, సంక్షేమ పథకాల ఉద్దేశ్యం ప్రజలకు అర్థమైనప్పుడే వ్యవస్థపై విశ్వాసం పెరుగుతుందని త్యాగరాజు స్పష్టం చేశారు. ఒక ఇంటిలో నలుగురు ఉంటే ఆ ఇంటికి నెలకు 834/-రూపాయలు విలువైన బియ్యం,అందుతుందని అన్నారు.రేషన్ వ్యవస్థలో ఎక్కడైనా లోపాలు ఉంటే అవి ప్రజలకు తెలిసేందుకు రసీదు విధానం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.ఏదైనా ఫిర్యాదులు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయవచ్చని అన్నారు.అదే విధంగా ప్రతి రేషన్ షాప్‌లో ప్రభుత్వ నిర్దేశించిన ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్న తహసీల్దార్ సుధీర్ ఆదేశాలు కేవలం మాటలకే పరిమితం కాకుండా అమల్లోకి రావాల్సిన అవసరం ఉంది. కొలతలు, నాణ్యత, రేట్లు, స్టాక్ వివరాలు?అన్ని స్పష్టంగా ప్రజలకు తెలియజేయాలి.రేషన్ దుకాణాలు ప్రజాసేవ కేంద్రాలుగా మారాలంటే బాధ్యత, పారదర్శకత, క్రమశిక్షణ తప్పనిసరి. రసీదు ఇవ్వడం చిన్న విషయం కాదని, అది పెద్ద మార్పుకు నాంది కావాలని అధికారులు, దుకాణదారులు గుర్తించాలని అన్నారు.ప్రభుత్వం ? అధికారి ? ప్రజలు? ఈ ముగ్గురి మధ్య నమ్మకానికి పునాది వేయగల సాధనం రేషన్ రసీదు అనే విషయం మరువకూడదని గుత్తి త్యాగరాజు అన్నారు.

## ఏకీకృత కుటుంబ సర్వే ను వేగవంతం చేయాలి జడ్పీ సీఈఓ ఎల్ శ్రీధర్ రెడ్డి వెల్లడి



కోట : ఫిబ్రవరి 7 (శ్రీ చక్ర): మండలంలో ప్రారంభించిన ఏకీకృత సర్వేను వేగవంతం చేయాలని జడ్పీ సీఈఓ ఎల్.శ్రీధర్ రెడ్డి అధికారులకు తెలియజేశారు.ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ సర్వేను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. సర్వేలో సేకరించిన సమాచారం ఆధారంగా ఆర్టిజిఎస్ అందుబాటులో ఉన్న సమాచారాన్ని మరింత మెరుగు పరచడంతో పాటు,ధ్రువీకరించిన డేటాను ప్రభుత్వ విభాగాలకు అందిస్తారని తెలిపారు. అదేవిధంగా సర్వే పూర్తయ్యాక ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డులు అందించడం జరుగుతుందన్నారు.ఈ నేపథ్యంలో ఇప్పటివరకు మండలంలో 44 శాతం సర్వేను పూర్తి చేశారని ఎంపీడీవో దిలీప్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏవో శివకుమార్, రోహిత్,తదితర ఎంపీడీవో సిబ్బంది ఉన్నారు.

## చిట్టేడు విద్యార్థులకు కళ్ళ అద్దాలు పంపిణీ



కోట :జనవరి 7(శ్రీ చక్ర):కోట మండలం చిట్టేడు గ్రామంలోని ఎన్ సి ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు శనివారం కళ్ళ అద్దాలను పంపిణీ చేశారు.ఈ మేరకు మండల పరిధిలోని చెందోడు గ్రామానికి చెందిన ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ దాతృత్వంతో గత శనివారం కంటి సమస్యలు దృష్టిలోపం ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి రమేష్ ఐ కేర్ వారు తయారు చేసిన కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగింది.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు క్రీడలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన వారికి అభినందన సత్కారం జరుగుతుందని వారికి షీల్డ్,ప్రశంసాపత్రాలు అందజేస్తామని లీలా మోహన్ కృష్ణ పి.ఈ.టి. కృష్ణకు,తెలుగు మాస్టర్ సునీల్ కు హామీ ఇచ్చి త్వరలో వాటిని క్రీడాకారులకు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ నెల్లూరులో వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్ కార్యక్రమం

కోట : జనవరి 7 (శ్రీ చక్ర):కోట మండలంలోని ఉత్తమ నెల్లూరు గ్రామంలో వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్ కార్యక్రమాన్ని స్థానిక తాహసిల్దార్ కటారి.జయ జయ రావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఉత్తమ నెల్లూరు గ్రామంలోని పలువురు రైతులు భూ సమస్యలపై పలు అర్జీలను తాహసిల్దార్ కు అందజేశారు. రెవెన్యూ సిబ్బందితో కలిసి రెవిన్యూ అందించే సేవలపై గ్రామ రైతులుకు తాహసిల్దార్ క్షుణ్ణంగా వివరించారు.అదేవిధంగా గ్రామంలో రెవెన్యూ సంబంధిత సమస్యలు,భూ సమస్యలు పరిష్కారం,పొలాలకు సంబంధించిన పాసుపుస్తకాలు రాకపోయినా రీ సర్వే చేయించడం వంటి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని,అంతేకాకుండా పలువురు రైతుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కారం మార్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పొక్కాళి బాలాజీ శెట్టి, వీఆర్వోలు,కంప్యూటర్ ఆపరేటర్ ధనంజయ,ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా,పలు శాఖ అధికారులు ఉన్నారు.





# ఫిబ్రవరి 9వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**(పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు :జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**



కర్నూలు , ఫిబ్రవరి 7 (శ్రీచక్ర): ఫిబ్రవరి నెల 9 వ తేదీ సోమవారం ఉదయం 9-30 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ×అర్జీల పరిష్కారంసమాచారంకోసం 1100 కు ఫోన్ చేయవచ్చుఅర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసంకాల్‌సెంటర్‌నంబర్1100కుఫోన్‌చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు..అలాగేఅర్జీదారులు http://meekosam.ap.gov.in/ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, ఫిబ్రవరి 07 (శ్రీచక్ర): ఎన్జీటి (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ) నిర్దేశాల ప్రకారం వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ ప్రక్రియల అంశాల పై కలెక్టర్ కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపల్ కమిషనర్ లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, గూడూరు మున్సిపాలిటీ లలో రోజుకు ఎన్ని మెట్రిక్ టన్నులు వ్యర్థాలు సేకరించారు, సేకరించిన వ్యర్థాలలో ఎన్ని టన్నులు తడి, పొడి చెత్త ఉంది అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. తడి చెత్తను విండ్రో కంపోస్టింగ్ పద్ధతి ద్వారా వ్యవసాయ ఎరువుగా మార్చాలన్నారు. పొడి చెత్తలోని ప్లాస్టిక్, గాజు, మరియు పేపర్ వంటి వస్తువులను వేరు చేసి రీసైక్లింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డంపింగ్ యార్డ్ లలో పేరుకుపోయి ఉన్న వ్యర్థాలను క్లియర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఫ్యామిలీ యూనిఫైడ్ సర్వే లో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, వీడియో కాన్ఫరెన్స్ లో ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్న కర్నూలు పోలీసులు



కర్నూలు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర): కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 112 గాని లేదా డయల్ 100 గాని సమాచారం అందించాలని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన చేస్తున్నారు. జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్ల పరిధులలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ పాల్పడే వారి పై నిఘా ఉంచి ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేస్తున్నారు.

# ప్యానల్ న్యాయవాదులు పేదలకు సత్వర న్యాయం అందించాలి

**కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి**





కర్నూలు లీగల్, ఫిబ్రవరి 7(శ్రీ చక్ర):ప్యానల్ న్యాయవాదులు పేదలకు సత్వర న్యాయం అందించాలని కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ వారి ఆదేశాల మేరకు శనివారం స్థానిక జిల్లా కోర్టులోని జిల్లా న్యాయ సేవాసదన్ లో ప్యానల్ న్యాయవాదులకు మరియు ప్యారా లీగల్ వాలంటీర్లకు విధులు, బాధ్యతలపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం 1987 ప్రకారం ప్యానల్ న్యాయవాదులు పనిచేస్తారని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సమాజంలోని నిరుపేదలు, న్యాయ సహాయం పొందలేని వారికి ఉచిత న్యాయ సేవలను అందించడానికి ప్యానల్ న్యాయవాదులను నియమిస్తామని తెలిపారు. అర్హులైన వారికి ఉచిత న్యాయ సలహాలు కోర్టులో ప్రాతినిధ్యం మరియు ఇతర చట్టపరమైన సహాయాన్ని అందించడం చేయాలని తెలిపారు. ప్యానల్ న్యాయవాదులు ఉచితంగా కేసులు వాదించలన్నారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ లకు వచ్చిన భాదితులకు తగిన చట్టపరమైన సలహాలు ఇవ్వాలన్నారు. సమిష్టి పరిహారాలు - వివాదాలను రాజీమార్గంలో పరిష్కరించడానికి లోక్ అదాలత్ మరియు మధ్య వర్తిత్వం, సయోధ్య ద్వారా కృషి చేయాలని కోరారు. జైలు సందర్శన న్యాయవాదిగా ఖైదీల హక్కులు, రక్షణను పర్యవేక్షించడం వారికి చట్టపరమైన సహాయాలను అందించాలని తెలిపారు. ప్యానల్ న్యాయవాదులు ప్రవర్తన నియమావళిని పాటిస్తూ బాధితుల ప్రయోజనాలు కాపాడాలని కోరారు. అనంతరం కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ ప్యారా లీగల్ వాలంటీర్లు సమాజంలోని సామాన్య ప్రజలకు మరియు న్యాయ సేవ సంస్థలకు మధ్య వారిదిగా వ్యవహరించాలని తెలిపారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ 2009 పథకం ప్రకారం బలహీన వర్గాలకు న్యాయసహాయ మందేలా చూడడంలో కీలకపాత్ర పోషించాలని తెలిపారు. న్యాయ సహాయం మరియు మార్గదర్శకత్వం - సాధారణ ప్రజలు మరియు తాలూకా మరియు జిల్లా న్యాయ సంస్థల మధ్య వారిదిగా పని చేయాలని తెలిపారు. న్యాయపరమైన సమస్యలు ఉన్నవారికి ప్రాథమిక సలహాలు ఇవ్వడం కౌన్సిలింగ్ చేయడము ఎవరైనా న్యాయ సహాయం కోసం అభ్యర్థిస్తే అధికార సంస్థ కార్యాలయానికి వారిని తీసుకెళ్లడం మరియు దరఖాస్తు చేసుకోవడంలో సహాయపడాలని తెలిపారు. శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ మాట్లాడుతూ ప్యారా లీగల్ వాలంటీర్స్ పెండింగ్లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గంలో పరిష్కరించుకోవడంలో ప్రజలకు అవగాహన కల్పించలన్నారు. భూమి వాదాలు కుటుంబ వివాదాలు స్థానిక స్థాయిలో న్యాయస్థానానికి వెళ్లకుండానే సామరస్యకంగా పరిష్కరించడానికి ప్రయత్నించాలని తెలిపారు. ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, సామాజిక కార్యకర్తలు, న్యాయ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, విద్యార్థులు మొదలగువారు ప్యార లీగల్ వాలంటీర్లుగా న్యాయ సేవ అధికార సంస్థలో పనిచేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు మరియు ప్యారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ శాఖకు మంచి పేరు తీసుకురండి

**ప్రజలతో మంచి సేవలు అందించండి**
**డబ్బు లు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి**



కర్నూలు , ఫిబ్రవరి 7 (శ్రీచక్ర): ప్రజలకు మంచి సేవలు అందించి రిజిస్ట్రేషన్ శాఖ కు మంచి పేరు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ నుండి జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులతో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి ప్రజల్లో మంచి అభిప్రాయం లేదని ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ ద్వారా తెలుస్తోందన్నారు. రిజిస్ట్రేషన్ డిజిటల్ విధానంలో ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ సౌకర్యం ద్వారా చేసుకోవచ్చని ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..డాక్యుమెంట్ రైటర్స్ దగ్గర కానీ మధ్యవర్తుల దగ్గరకు కానీ వెళ్ళకుండా వారికి రిజిస్ట్రేషన్ సౌకర్యం స్లాట్ బుకింగ్ ద్వారా పది నిమిషాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుందని ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలు ఇతరుల చేతిలో మోసపోకుండా , అధిక మొత్తంలో డబ్బులు చెల్లించకుండా రిజిస్ట్రేషన్ చార్జెస్ ను నోటీసు బోర్డులో ఉంచి వారికి పూర్తి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కోసిగి , ఆస్పరి , నందవరం , మంత్రాలయం తదితర మండలాలలో సేవలు సరిగా లేవని, అనధికారికంగా డబ్బులు తీసుకుంటున్నారని ఫిర్యాదులు ఉన్నాయని, ఇప్పటినుండి ఇలాంటి ఫిర్యాదులు వస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో విఆర్వోలు , విలేజ్ సెక్రటరీలను సస్పెండ్ చేయడం జరిగిందని, కావున ప్రజలతో మర్యాదగా వ్యవహరించి వారి దగ్గర నుండి డబ్బులు తీసుకోకుండా రిజిస్ట్రేషన్ సేవలు అందించి జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖలో జరిగే గిఫ్ట్ డీడ్, పార్టిషన్, ట్రాన్స్ఫర్, మార్టుగేజ్ తదితర రిజిస్ట్రేషన్ ప్రక్రియల గురించి చిన్న వీడియోలను తయారుచేసి సోషల్ మీడియాలో ప్రచారం చేసేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పాంప్లెట్లు తయారు చేసి అన్ని ప్రదేశాల లో పిజిఆర్ఎస్ లు జరుగుతున్న సమయాల్లో ప్రజలకు

# మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**
**నగరంలో రూ.29.81 కోట్లతో అభివృద్ధి పనులు**
**నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి**
**అన్న క్యాంటీన్లను నోడల్ అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి**







కర్నూలు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర): నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శనివారం 19వ వార్డులోని హోసన్నా మందిర్ రోడ్డులో రూ.50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రహదారిని పరిశీలించి పనుల పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులతో వాకీటాకీ ద్వారా మాట్లాడారు. ప్రజాధనంతో చేపట్టే ప్రతి పనిలో నాణ్యతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. సిమెంట్, ఇసుక, గ్రావెల్, నీటి నాణ్యతను పరీక్షించి ప్రమాణాలకు అనుగుణమైన పదార్థాలనే గుత్తేదారులు ఉపయోగించేలా ఇంజినీరింగ్ విభాగ సిబ్బంది కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేందుకు క్షేత్రస్థాయిలో అమినిటీస్ కార్యదర్శుల పనితీరు కీలకమని పేర్కొంటూ నిర్దేశిత గడువులోపు పనులు పూర్తి చేయాలని సూచించారు. సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని తక్షణమే పరిష్కరించుకోవాలని చెప్పారు. వర్షపు నీరు నిల్వ కాకుండా సరైన స్లోప్ ఏర్పాటు చేయడంతో పాటు కాంక్రీట్ పోసిన తర్వాత కనీసం రెండు వారాల పాటు తడిగా ఉంచే విధంగా క్యూరింగ్ చేయాలని స్పష్టం చేశారు. నగరంలో మొత్తం రూ.29.81 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన పనులు కొనసాగుతున్నాయని, అందులో రూ.25.25 కోట్లు సాధారణ నిధులు, రూ.4.16 కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులు, అదనంగా రూ.40 లక్షలతో పలు పనులు చేపట్టినట్లు వెల్లడించారు. అన్న క్యాంటీన్ల సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి ప్రజలకు అందించే భోజనం నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు ఎల్లప్పుడూ కచ్చితంగా పాటించేలా నోడల్ అధికారులు పనిచేయాలని సూచించారు. క్యాంటీన్లలో అందించే ఆహారం తాజాగా, శుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. భోజన తయారీ నుంచి పంపిణీ వరకు అన్ని ప్రక్రియలను నోడల్ అధికారులు ప్రతిరోజు పరిశీలించి ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్వచ్ఛత పనులు, తాగునీరు వంటి అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అమినిటీస్ కార్యదర్శి శ్వేత రెడ్డి, శానిటేషన్ ఇంస్పెక్టర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# వాయిస్ క్లోనింగ్ సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర): వాయిస్ క్లోనింగ్ ద్వారా బంధువుల గొంతుతో ఫోన్ చేసి డబ్బులు అడిగే మోసాలు పెరుగుతున్నాయని ఇటువంటి సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం తెలిపారు. ఏఐ వాయిస్ క్లోనింగ్ కు సంబంధించిన కొత్త స్కామ్‌లు జరుగుతున్నాయన్నారు. స్కామర్లు ఇప్పుడు గొంతులను క్లోన్ చేయడానికి ఏఐ ని ఉపయోగిస్తున్నారన్నారు. తెలిసిన బంధువులు / స్నేహితుల గొంతులాగా మాట్లాడుతూ అత్యవసర సహాయం చేయడానికి పెద్ద మొత్తంలో డబ్బును త్వరగా బదిలీ చేయమని కోరతారన్నారు. డబ్బు బదిలీ పూర్తయిన తర్వాత, బాధితులు తమ కుటుంబ సభ్యుడిని లేదా స్నేహితుడిని స్వయంగా వచ్చి కలిసినప్పుడు లేదా సంప్రదించినప్పుడు తాము మోసపోయామని గ్రహిస్తారన్నారు. ముఖ్యంగా వారు అత్యవసర ఆర్థిక సహాయం కోరితే, ఏదైనా చర్య తీసుకునే ముందు వారి గుర్తింపును నిర్ధారించడానికి తెలిసిన, ధృవీకరించబడిన నంబర్ ద్వారా స్నేహితుడు/బంధువును సంప్రదించాలన్నారు. కర్నూలు ఎస్పీ గారు ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు.సోషల్ మీడియా , వాట్సాప్ , ఎస్ఎంఎస్ ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయకూడదు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు నంబర్, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోకూడదు. అనధికారిక వెబ్‌సైట్లు, యాప్‌ల ద్వారా కొనుగోళ్లు చేయవద్దు. అధికారిక షాపింగ్ యాప్‌లు/వెబ్‌సైట్లను మాత్రమే ఉపయోగించండి. సోషల్ మీడియాలో కనిపించే అతిగా తక్కువ ధరల ఆఫర్లను నమ్మవద్దు. ఏదైనా సైబర్ మోసానికి గురైనట్లయితే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలి లేదా http://www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా ప్రజలకు తెలియజేశారు.

## ఘనంగా మాతా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు



కోట: ఫిబ్రవరి 7 (శ్రీ చక్ర )తాను కొవ్వొత్తిలా కరిగిపోతూ మనందరి జీవితాల్లో వెలుగులు నింపిన మాతృమూర్తి మాతా రమాబాయి అంబేద్కర్ అని బహుజన ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మిజూరు మాధవ్ అన్నారు.ఈ సందర్భంగా శనివారం కోట పట్టణంలో ఉన్న డాక్టర్ బీ ఆర్ అంబెద్కర్ విగ్రహం వద్ద మాతా రమాబాయి అంబేద్కర్ 128 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం బహుజన ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ.. తాను కొవ్వొత్తిలా కరిగిపోతూ మనందరి జీవితాల్లో వెలుగులు నింపిన మాతృమూర్తి రమాబాయి అంబేద్కర్ అని కొనియాడారు.ఈ స్వార్థపూరితమైన సమాజం కోసం తన పిల్లలను చంపుకొని మనమే తన పిల్లలు అనుకొని తన జీవితాన్ని దారపోసిన మహనీయురాలని అన్నారు.మన అమ్మ కేవలం నవమాసాలు మోసి పురిటినొప్పులు పడి మనకు జన్మనిస్తే,ఆ దంపతులిద్దరూ మన జీవితాల్లో స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వంతో పునర్జన్మను ప్రసాదించారని తెలిపారు.ఈ భూమ్మీద నేను ఎవరికైనా రుణపడి ఉన్నాను అంటే అది కేవలం నా భార్య రమాబాయికే అని అంబేద్కర్ కంటనీరు పెట్టుకున్నారనే విషయాన్ని వారు గుర్తుచేశారు.ఈ భారతదేశ తలరాతను మార్చిన ప్రపంచ మేధావి,నవ బుద్ధుడు బోధి సత్వ బాబాసాహెబ్ అంబేద్కర్ అంతటి త్యాగమూర్తి మాత రమాబాయి అంబేద్కర్ అని,ఆ తల్లికి ఈ దేశమంతా రుణపడి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో దాసరి సుందరం,బీ టి ఏ నాగరాజు, పాముల రాజగోపాల్, పనబాక. హేమంత్, మీదురు శ్రీనివాసులు, భూపతి మోహన్ సాయి, పాల మల్లిఖార్జున రావు,మిజూరు రమేష్,ఇన్నమాల రాజమణి, ఏలూరు దేశయ్య,కుందురు కోటేశ్వరరావు,కావాలి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## మానవతా సేవా సంస్థకు మెడికల్ కిట్టును అందజేత



మార్కాపురం ఫిబ్రవరి 7 ( శ్రీ చక్ర)మార్కాపురం మానవతా సేవా సంస్థ వారికి.గోంట్ల వెంకటేశ్వర్లు షుగర్మెడికల్కిట్టుఅందజేయడం.మార్కాపురం వాస్తవ్యులు గోంట్ల.సుబ్బరామయ్య కుమారుడు గోంట్ల.వెంకటేశ్వర్లు (మెడికల్ సీజన్ బాయ్)మానవత సంస్థ నకు షుగర్ మిషన్ మరియు స్ట్రిప్స్ మెడికల్ కిట్టును సంస్థ కు అందజేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ డైరెక్టర్ గంగిశెట్టి కిరణ్ కుమార్ మార్కాపురం మెడికల్ డైరెక్టర్ కంచర్ల. చెన్న కృష్ణ తదితరులు పాలుగోన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వాసవి వృద్ధాశ్రమానికి హాఫ్ సీజన్ మిషను అందజేసిన



మార్కాపురం ఫిబ్రవరి 7 (శ్రీ చక్ర)మార్కాపురం కనిగిరి వాసవి వృద్ధాశ్రమం వాసవి వృద్ధాశ్రమం అధ్యక్షుడు గొంట్ల కృష్ణ వాళ్ళ తల్లిదండ్రులు చెన్నకేశవరావు ధర్మపత్ని సత్యవతి గార్ల జ్ఞాపకార్థం రోగుల కొరకు ఆక్సిజన్ మిషన్ ను వృద్ధాశ్రమం మేనేజర్ పావని కి అందజేయడం జరిగింది అనంతరం కృష్ణ మాట్లాడుతూ దాతలు ఎవరైనా ఆర్థిక సహకారాలు అందించవచ్చని తమ పిల్లల పుట్టిన రోజు గానీ తల్లిదండ్రుల పేర్ల మీద కానీ ఇవ్వవచ్చని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలవృద్ధాశ్రమం పౌడర్ అన్నా రంగనాయకులులో గౌరవ అధ్యక్షులు డి ఎస్ ఆర్ స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ చైర్ పర్సన్‌గా డాక్టర్ షేక్ మహబూబ్ వలి నియామకం






మార్కాపురం ఫిబ్రవరి 7 (శ్రీ చక్ర)మార్కాపురం ఉమ్మడి జిల్లా మైనార్టీడిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారిని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ చైర్ పర్సన్‌గా లైఫ్ టైమ్ పదవికి నియమించారు. ఈనియామకానికి సంబంధించిన అధికారిక నియామక పత్రాన్ని ఆయన స్వీకరించారు. సమాజ సేవ, మానవ హక్కుల పరిరక్షణ, పేదల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషిని గుర్తించిన సంస్థ ప్రతినిధులు ఈ బాధ్యతలను ఆయనకు అప్పగించారు.డాక్టర్ షేక్ మహబూబ్ వలి ప్రస్తుతం ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ భారతదేశ ఉపాధ్యక్షుడిగా సేవలందిస్తూ, పలు జాతీయ స్థాయి సంస్థల్లో కీలక పదవుల్లో కొనసాగుతున్నారు. సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్, కరప్షన్ ఫ్రీ ఇండియా, యోగ్దానం సహర సమితి ఆఫ్ ఇండియా, స్వర్ణిం భారత్ సమాజ్ కళ్యాణ్ ఫౌండేషన్ వంటి నాలుగు సంస్థలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయన సమర్థంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, మైనార్టీల హక్కుల పరిరక్షణ, అవినీతి వ్యతిరేక పోరాటం, పేదలకు న్యాయం కల్పించడం వంటి అనేక రంగాల్లో ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక బాధ్యతను సంస్థ అందజేసింది. రాష్ట్రవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం, ప్రజల్లో అవగాహన కల్పించడం, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఈ సందర్భంగా తెలిపారు.ఈ నియామకం పట్ల పలువురు సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మిత్రులు, అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయననాయకత్వంలో మానవ హక్కుల పరిరక్షణ కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గత ప్రభుత్వం మర్చిపోయినా భవన నిర్మాణ కార్మికులను కూటమి ప్రభుత్వం మరువలేదు



మార్కాపురం ఫిబ్రవరి 7 (శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా జిల్లా కేంద్రంలోని గడియార స్తంభం సెంటర్లో భవన నిర్మాణ కార్మికులు సంబరాలు నిర్వహించుకొని స్వీట్లు పంచుకున్నారు.. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర నీ అన్యాయం చేసిందని, వారికి కేటాయించిన నిధులు ఉన్నప్పటికీ వేరే దారి మళ్లించి భవన నిర్మాణ కార్మికులకు మొండి చేయి చూపిందని అన్నారు. కూటమి ప్రభుత్వం లో ఎవరికి అన్యాయం జరగదని అందులో భాగంగా భవన నిర్మాణ కార్మికులకు చందవలసిన పథకాలు వారికి వర్తించే విధంగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులను విడుదల చేయడం ఎంతో సంతోషమని అన్నారు. కష్టాన్ని నమ్ముకున్న భవన నిర్మాణ కార్మికులకు నేడు కూటమి ప్రభుత్వం చేయూతనిస్తూ సాధారణంగా మృతి చెందిన వారికి 60 వేల రూపాయలు యాక్సిడెంట్ బెనిఫిట్ కింద 10 లక్షల వరకు వర్తిస్తుందని చెప్పారు. కుటుంబ సభ్యుల ప్రసూతి సమయంలో వారికి రెండు దఫాలుగా 20 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. కార్మికుని ఇంట్లో వివాహం జరిగినట్లయితే 40 వేల రూపాయలు ఇస్తుందని అన్నారు. కార్మికుని కుటుంబంలో ఏదైనా ఆపరేషన్ లాంటివి జరగవలసి వస్తే ఎన్టీఆర్ భరోసా ఎంత 25 లక్షల వరకు వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాకుల సుబ్బారావు రాఘవేంద్ర శేశిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి మధ్యల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## తాసిల్దార్ కార్యాలయంలో స్పెషల్ గ్రీవెన్స్ డే. పాల్గొన్న ఎమ్మెల్యే కందుల





మార్కాపురం ఫిబ్రవరి 7 (శ్రీచక్ర)మార్కాపురం పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ చిరంజీవి అధ్యక్షతన స్పెషల్ గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ స్పెషల్ గ్రీవెన్స్ డే కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. మండల వ్యాప్తంగా పలువురు పలు భూ సమస్యలపై, పింఛన్ సమస్యలపై పలు రకాల సమస్యలను తెలియజేస్తూ ఎమ్మెల్యేకు అర్జీలు అందజేశారు. స్పెషల్ గ్రీవెన్స్ డేకు ఎక్కువగా భూ సమస్యలపై అర్జీలు వచ్చాయని వాటిని న్యాయబద్ధంగా పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ చిరంజీవి, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ అధికారులతో పాటు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దుగ్గుదుర్రు- ఉప్పుమిల్లి సిసి రోడ్డు ప్రారంభం



కాజులూరు, ఫిబ్రవరి 7( శ్రీ చక్ర)కోటి రూపాయల అంచనాతో ఉప్పుమిల్లి – దుగ్గుదూరు గ్రామాల మధ్య నిర్మించి పూర్తి చేసిన సిసి రోడ్డుని మంత్రి సుభాష్ సత్యం , లైఫియస్ ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ రామకృష్ణలు ప్రారంభించారు. కిలోమీటరు మేర సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఈ సీసీ రోడ్డుని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచన మేరకు అరబిందో ఫార్మ లిమిటెడ్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. నిత్యానంద రెడ్డి, డైరెక్టర్ అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆదేశాల మేరకు, అరబిందో ఫార్మా లిమిటెడ్ సంస్థ యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ద్వారా నిర్మించారు .ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి మౌలిక సదుపాయాలు అత్యంత కీలకమన్నారు. ముఖ్యంగా రహదారుల నిర్మాణం ద్వారా విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి రంగాలకు విశేషమైన మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వంతో పాటు అరబిందో ఫార్మా ఫౌండేషన్ వంటి కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయ మన్నారు. రామకృష్ణ మాట్లాడుతూ, అరబిందో ఫార్మా ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సమాజానికి ఉపయోగకరంగా ఉండటం తమకు సంతృప్తినిస్తోందని తెలిపారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు మరింతగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రూ. 7 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కాజులూరు మండలంలో ఉప్పు మిల్లి–కుయ్యేరు మధ్య ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.7 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు మంత్రి సుభాష్ సత్యం అధికారులు, కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. చవ్వాకుల నారాయణమూర్తి,కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, ఉప్పిమిల్లి ఎంపీటీసీ యాళ్ల కృష్ణ మూర్తి, దుగ్గుదురు సొసైటీ ప్రెసిడెంట్ యాళ్ల తని బాబు, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదర్తి రాజీనామా




మార్కాపురం ఫిబ్రవరి 7 ( శ్రీ చక్రం)మార్కాపురం బిజెపి పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు పట్టణ అధ్యక్ష పదవికి బిజెపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు

## ఎమ్మెల్సీ తోటకు మంత్రి సుభాష్ తండ్రి సత్యం పరామర్శ



రామచంద్రపురం , ఫిబ్రవరి 7( శ్రీ చక్ర)శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు సోదరుడు తోట సత్యనారాయణ మృతి పట్ల సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యంగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం రామచంద్రపురం రూరల్ వెంకటాయపాలెంలో ఎమ్మెల్సీ త్రిమూర్తులు కుటుంబాన్ని కలిసి పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. సత్యనారాయణ మృతి తీరంలోటని, ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, నారపరెడ్డి బలరాం, కవల నానాజీ, సలాది నాయుడు మాస్టారు, ముప్పనపల్లి గణేష్, బాలాంతరం బుజ్జి, ఊడుమూడి బుజ్జి, గుబ్బల వెంకటరమణ, ఏలూరు ఏసుదాసు, రెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుని పరామర్శించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



రామచంద్రపురం, ఫిబ్రవరి 7( శ్రీచక్ర)వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నయ్య తోట సత్యనారాయణ ఇటీవల మృతి చెందారు . ఈమేరకు శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి తోట త్రిమూర్తులు స్వగ్రామం వెంకటాయపాలెంలో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.అనంతరం సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, రామచంద్రపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్, పి గన్నవరం కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, రాజోలు నియోజకవర్గ పరిశీలకులు కర్రి పాపారాయుడు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రధానరహదారిపై గుంతలు పూడ్చిన ఎం బి సి సంఘం అధ్యక్షులు యాట్ల

**అధికారులు నిర్లక్ష్యానికి కనువిప్పు.రహదారి చోదకులు అభినందనలు.**



రామచంద్రపురం, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర)రామచంద్రపురం ఆర్టోస్ ఫ్యాక్టరీ వద్ద రామచంద్రపురం - ద్రాక్షారామం ప్రధాన రహదారిపై గుంత పడింది. దాదాపు సంవత్సరం కాలం నుండి చిన్న గుంత నుండి కాలక్రమేణా పెద్ద గుంతగా ఏర్పడింది. ప్రతీ రోజూ వేలాదిమంది వాహనదారులు ప్రయాణం చేస్తారు.కాని నేటి వరకూ ఆగుంత కారణంగా రహదారి సోదకులకు ఎంత ప్రమాదకరమో అని తెలిసినప్పటికీ కూడా సంబంధిత ఆర్.అండ్.బి శాఖ అధికారులు సైతం స్పందించలేదు. దీంతో ఆగుంత కారణంగా చాలా ప్రమాదం పొంచి ఉందని, చీకటి పడితే ఆగుంత కనపడక పోవడం వలన కూడా ఆగుంత లో పడితే కాలు, చేతులు విరగడమే కాకుండా ప్రాణాలు పోయే అవకాశం ఉన్నందున పలుసార్లు ఈ రహదారిలో ప్రయాణం చేసే ద్రాక్షారామం గ్రామానికి చెందిన రామచంద్రపురం నియోజకవర్గం ఎం.బీ.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు స్పందించిచారు.దీంతో ఒక ఆలోచన వచ్చి ఈపని నేనే ఎందుకు చేయకూడదు అన్న ఆలోచనతో స్పందించి తన స్వయంకృషితో ఆప్రదేశంలో సిమెంట్, కంకర, ఇసుక కలిపిన మెటీరియల్ వేసి ఆ గుంతను నాగేశ్వరరావు కొన్ని నిమిషాలు పాటు తాపిమేస్రి అవతారం ఎత్తాడు.దీంతో తానే స్వయంగా పూడ్చి పెట్టి తాపీతో చదును చేసి చూపరులను ఔరా అనేలా తన శ్రమదానంతో అదికారులకు సైతం కనువిప్పు కలిగించేలా నాగేశ్వరరావు చేసిన ఈ పనికి దారిలో రోడ్డు మీద వెళ్ళే వాహనదారులు ఆయనను ఈసంధర్బంగా అభినందించారు. గతంలో ద్రాక్షారామ నుండి రామచంద్రపురం రోడ్డు పూర్తిగా పాడై పోయినపుడు వెంటనే గుంతలు పూడ్చండి, ప్రజలు ప్రాణాలు కాపాడండి అనే నినాదంతో ప్రభుత్వానికి తెలిసేవిధంగా చాలా సార్లు నిరసనలు చేసి రోడ్డు వేసే వరకు అప్పట్లో తన ప్రయత్నం సాగిస్తూ సాధించారు.ఈ కార్యక్రమంలో బొమ్మిడి రామ తారకం, పందిరి అజయ్ బాబు లు నాగేశ్వరరావు చేసిన ఈ పనికి చేయూతగా శ్రమదానం చేశారు.

# అనంత, శ్రీ సత్యసాయి జిల్లాలకు మహర్దశ

అనంతపురం, ఫిబ్రవరి 8, ఇటీవల కేంద్రం రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్‌లను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ కారిడార్లలో ఏపీకి కూడా స్థానం దక్కింది. ఈ క్రమంలో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో కూడా ఖరీదైన ఖనిజాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు అక్కడ ఖనిజాల కోసం అన్వేషణ జరుగుతోంది. ప్రస్తుతం అక్కడ సర్వేతో పాటుగా పరిశోధనలు చేపట్టారు. అలాగే కడప జిల్లాలో కూడా ఖనిజాలు ఉన్నాయి.రాయలసీమను రతనాల సీమగా పిలుస్తారు.. అంతటి పేరు పొందిన ప్రాంతంలో ఇప్పటికి వజ్రాల వేట జరుగుతోంది. వర్షాకాలంలో పొలాల్లో వజ్రాలు బయటపడుతుంటాయి. అయితే రాయలసీమలో రత్నాల కంటే ఖరీదైన ఖనిజ సంపద ఉందని తెలుస్తోంది. కేంద్రం ఇటీవల ప్రకటించిన రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్‌లో ఉమ్మడి అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు స్థానం దక్కింది. ఈ మేరకు అక్కడ ఖనిజాల కోసం అన్వేషణ చేయనున్నట్లు తెలుస్తోంది.అనంతపురం జిల్లాలో 2023లో హైదరాబాద్‌కు చెందిన నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ పరిశోధనలు చేసింది. పలు ప్రాంతాల్లో కొన్ని ఖనిజాలు (నియోబియం, నియోడైమియం, సిరియం, లాంథనం, ప్రాసోడైమియం,స్కాండియం, జిక్రోనియం, లిథియం) ఉన్నట్లు గుర్తించారట. ఈ ఖనిజాలను ఎయిర్‌క్రాఫ్ట్, స్మార్ట్‌ఫోన్లు, విండ్ టర్బైన్స్, కంప్యూటర్లు వంటి వాటిలో కూడా ఉపయోగిస్తారని చెబుతున్నారు. లిథియం చాలా అరుదగా దొరికే నిక్షేపాలలో ఒకటి.. తాడిమర్రి, తురకవారిపల్లి, దాడితోట ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారట. అనంతపురం జిల్లాతోపాటుగా కడప జిల్లాలో (పార్నపల్లె, లోపటనూతల) కూడా పరిశోధనలు చేయగా.. అక్కడ కూడా లిథియంను గుర్తించారట. ఈ లిథియంను ఎక్కువగా బ్యాటరీలలో వినియోగిస్తారు. అలాగే ఎలక్ట్రిక్ వాహనాలతో పాటుగా డిజిటల్ కెమెరాలు, మొబైల్స్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ మేరకు అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో ఈ ఖనిజాల కోసం చేస్తున్నారు. ఏఎండీ, జీఎస్ఐ, ఎన్‌జీఆర్ఐ క్షేత్రస్థాయిలో పరిశోధనలతో పాటుగా హెలికాప్టర్ సర్వే కూడా చేపట్టారు.కేంద్రం ఇటీవల రేర్ ఎర్త్ కారిడార్లకు సహకారం అందిస్తామని తెలిపింది. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్‌తో పాటుగా తమిళనాడు, ఒడిశా, కేరళ రాష్ట్రాలు ఉన్నాయి. సముద్ర తీరంలో బీచ్‌శాండ్ ఉన్నట్లు గుర్తించారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా అరుదైన ఖనిజాలు ఉన్నట్లు తేలింది. గతంలో విశాఖపట్నంతో పాటుగా తూర్పుగోదావరి జిల్లాల్లో పరిధిలో బాక్సైట్ నిల్వలు గుర్తించిన సంగతి తెలిసిందే. చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో బంగారం ఖనిజాన్ని గుర్తించిన సంగతి తెలిసిందే. వాటితో పాటుగా పైన తెలిపిన ఖనిజాలను కూడా గుర్తించారు. వీటి తవ్వకాలకు ముందుకొచ్చేవారికి కేంద్రం నుంచి ప్రోత్సాహం అందిస్తారు.

# అఫెన్స్ మూడ్ లోకి కల్తీ నెయ్యి...

విజయవాడ, ఫిబ్రవరి 8, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గత కొద్దిరోజులుగా ప్రకంపనలు సృష్టిస్తున్న కల్తీ నెయ్యి వ్యవహారం, అనూహ్యంగా అధికార కూటమి పార్టీల మధ్య సరికొత్త ఐక్యతకు పునాది వేసింది. విపక్షాల విమర్శలు, సాంకేతిక అంశాల నడుమ కొంత డిఫెన్స్ ధోరణిలో ఉన్నట్లు కనిపించిన టీడీపీ, జనసేన, బీజేపీలు ఇప్పుడు ఎదురుదాడికి సిద్ధమయ్యాయి. తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం ఇప్పుడు కేవలం ఒక ఆధ్యాత్మిక భావోద్వేగ అంశంగానే కాకుండా, రాజకీయ అస్తిత్వ పోరాటంగా మారింది. ఆరంభంలో ఈ విషయంలో కొంత తడబడినట్లు కనిపించిన అధికార కూటమి, ఇప్పుడు పూర్తిస్థాయి అప్రమత్తతతో విపక్షాలకు చెక్ పెట్టేందుకు సిద్ధమైంది.కల్తీ నెయ్యి అంశంలో సిట్ విచారణ, సుప్రీంకోర్టు వ్యాఖ్యలు, సీబీఐ ప్రమేయం వంటి అంశాలను అస్త్రాలుగా చేసుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలంటూ వైసీపీ చేస్తున్న డిమాండ్లు ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకట్ట వేయాలని కూటమి నిర్ణయించింది. కేవలం ప్రభుత్వపరంగానే కాకుండా, రాజకీయంగా కూడా గట్టి సమాధానం ఇవ్వకపోతే తప్పుడు సంకేతాలు వెళ్తాయని గ్రహించిన కూటమి నేతలు, గురువారం ఉమ్మడిగా మీడియా ముందుకు రావడం ఒక కీలక మలుపు.వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు మూడు పార్టీల ప్రతినిధులతో కూడిన ఒక అంతర్గత సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడం ఈ వ్యూహంలో అత్యంత కీలకమైన భాగం. క్షేత్రస్థాయిలో ప్రజలకు కల్తీ జరిగిన తీరును, గత ప్రభుత్వ హయాంలో జరిగిన టెండర్ల ప్రక్రియను వివరించాలని నిర్ణయించాయి. సిట్ విచారణలో వెల్లడవుతున్న కీలక అంశాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకురావాలని, సోషల్ మీడియాలో విపక్షాలు చేస్తున్న నెగటివ్ ప్రచారాన్ని మూడు పార్టీల ఐటీ విభాగాలు సమన్వయంతో తిప్పికొట్టాలని తీర్మానించాయి.ఈ అంశంలో పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష హిందూ ధర్మ పరిరక్షణ కోణంలో ప్రజల్లోకి బలంగా వెళ్లింది. దీనికి బీజేపీ జాతీయ స్థాయి మద్దతు కూడా తోడవడంతో, కూటమి మధ్య సైద్ధాంతిక



సారూప్యత మరింత పెరిగింది. చంద్రబాబు అనుభవం, పవన్ కల్యాణ్ భావోద్వేగ సందేశం, బీజేపీ జాతీయ అండదండలు కలగలిసి వైసీపీని రాజకీయంగా ఇరకాటంలోకి నెట్టేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి.సాధారణంగా కూటమి ప్రభుత్వాల్లో పార్టీల మధ్య చిన్నపాటి భేదాభిప్రాయాలు సహజం. కానీ, ఈ నెయ్యి కల్తీ వ్యవహారం ఆ గ్యాప్‌ను పూడ్చేందుకు ఉపయోగపడింది. విచారణ సంస్థల క్లీన్ చిట్ రాకముందే వైసీపీ హడావుడి చేస్తోందని, దీన్ని ఎదుర్కోవడంలో డైలమా వీడిపోయిందని స్పష్టమవుతోంది. ప్రభుత్వ గొంతు కంటే కూటమి గొంతు బలంగా వినిపిస్తేనే ఫలితం ఉంటుందని గుర్తించడం కూటమి పరిణతికి నిదర్శనం.మొత్తానికి, వైసీపీ విసిరిన సవాల్‌ను కూటమి పార్టీలు తమకు అనుకూలంగా మార్చుకున్నాయి. ఈ ఉమ్మడి పోరాటం కేవలం కల్తీ నెయ్యి అంశానికే పరిమితం కాకుండా, భవిష్యత్తులో ఇతర పాలనాపరమైన సవాళ్లను ఎదుర్కోవడానికి కూడా ఒక నమూనాగా మారే అవకాశం ఉంది. సమన్వయం మెరుగుపడడం వల్ల ఏపీ రాజకీయాల్లో కూటమి మరింత బలోపేతం కానుంది.ఢిల్లీలోని అరిస్టో కెమికల్స్ నుంచి భోలేబాబా డెయిరీ డైరెక్టర్లు దాదాపు 8,900 కిలోల లాక్టిక్ యాసిడ్, లబ్సాను కొనుగోలు చేసినట్లు ఆధారాలు దొరికాయి. పామాయిల్, పామ్ కెర్నెల్ ఆయిల్ వంటి చౌకరకం నూనెలకు ఈ రసాయనాలను కలిపితే, అవి అచ్చం నెయ్యికి ఉండే రంగు, రుచి, వాసనను సంతరించుకుంటాయి. ల్యాబ్ పరీక్షల్లో కూడా ఇది నెయ్యి అని నమ్మించేలా చేసేందుకు బీటా-కెరోటిన్ , ఎసిటిక్ యాసిడ్ ఈస్టర్ వంటి మిశ్రమాలను కూడా జోడించారు. దాదాపు 57.56 లక్షల కిలోల నూనెను ఇలా రసాయనాలతో కల్తీ చేసి తితిదేకు (తిరుమల తిరుపతి దేవస్థానం)నెయ్యి పేరుతో అంటగట్టారు ఆహార భద్రతా చట్టం ప్రకారం పాలు, నెయ్యి వంటి ఉత్పత్తుల్లో లబ్సా వాడటం పూర్తిగా నిషేధం. ఈ రసాయనం కలిసిన పదార్థాలను తీసుకుంటే జీర్ణాశయం దెబ్బతినడం, పేగులకు గాయాలవ్వడం, కాలేయ వ్యాధులు తలెత్తుతాయి. దీర్ఘకాలంలో ఇది క్యాన్సర్‌కు కూడా దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒక డెయిరీకి వేల కిలోల క్లీనింగ్ రసాయనాలు ఎందుకనే కోణంలో దర్యాప్తు చేసిన సిట్, కల్తీ నెయ్యి తయారీ కోసమే వీటిని వాడినట్లు స్పష్టం చేసింది.

# తిరుపతిలో స్పేస్ సిటీ




తిరుపతి, ఫిబ్రవరి 8, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు త్వరలోనే ప్రారంభం కానుంది. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. తిరువతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ వద్ద 2800 ఎకరాలలో దీనిని ఏర్పాటు చేయనున్నారు. అయితే స్పేస్ సిటీ ప్రాజెక్టు తొలి విడత ప్రారంభానికి రంగం సిద్ధమైంది. మరో రెండు నెలల్లో తొలివిడతను ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. తొలి విడతలో 570 ఎకరాలలో కోర్ ఇండస్ట్రియల్ యాక్టివిటీస్ మొదలు పెడతారు. ఈ ప్రాజెక్టుతో తిరుపతి జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని అధికారులు చెప్పున్నారు,.ఏపీలో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ప్రారంభానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో స్పేస్ సిటీ ప్రాజెక్టు తొలి విడతను త్వరలోనే ఏపీ ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు తెలిసింది. తిరువతిలో 2800 ఎకరాలలో స్పేస్ సిటీ ప్రాజెక్టు చేవడుతున్నారు. మరో రెండు నెలలలో ఈ ప్రాజెక్టు తొలి విడతను చేవట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. రీసెర్చ్, శాటిలైట్ మ్యానుఫ్యాక్చరింగ్, ఏరోస్పే?స్ టెక్నాలజీ హబ్‌గా ఈ స్పేస్ సిటీని తీర్చిదిద్దాలని ప్రణాళికలు రచిస్తున్నారు.తిరుపతి జిల్లాలోని బుచ్చినాయుడు కండ్రిగ ప్రాంతంలో ఈ మెగా స్పేస్ సిటీ ప్రాజెక్టు చేపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. స్పేస్ సిటీ ప్రాజెక్టు మొదటి దశలో 570 ఎకరాలలో 140 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో కోర్ ఇండస్ట్రియల్ యాక్టివిటీస్ మొదలు పెడతారు. మిగతా భూమిని రెసిడెన్సియల్ జోన్లు, ఇన్‌స్టి?ట్యూషనల్ క్యాంపస్, లాజిస్టిక్ పార్కులు, అంతర్గత రహదారుల అభివృద్ధి , హైస్పీడ్ ఇంటర్నెట్, కరెంట్, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఉపయోగిస్తారు.మరోవైపు స్పేస్ సిటీలో ఉపగ్రహాల అసెంబ్లింగ్, ఇంటిగ్రేషన్ యూనిట్లు, టెస్టింగ్,క్యాలిబరేషన్ ల్యాబులు, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్లు వంటివి ఏర్పాటు చేయనున్నాయి. అలాగే స్పేస్ టెక్నాలజీ స్టార్టప్‌ల కోసం ఇంక్యుబేషన్ హబ్స్, డేటా అనలిటిక్స్, డిఫెన్స్ అప్లికేషన్స్, అడ్వాన్స్‌డ్ ఎలక్ట్రానిక్స్ వంటివి అందుబాటులో ఉండనున్నాయి. మరోవైపు స్పేస్‌సిటీ నిర్మాణం కోసం ఈ ప్రాంతాన్ని కూడా వ్యూహాత్మకంగా ఎంచుకున్నారు. సమీపంలోనే సతీష్ ధావన్ స్పేస్ సెంటర్, శ్రీహరికోట ఉండటం, తిరువతి అంతర్జాతీయ విమానాశ్రయం దగ్గరలో ఉండటం, జాతీయ రహదారులు, పోర్టులకు సమీపంలో ఉండటం కూడా కలిసి వస్తోంది.ఈ స్పేస్ సిటీ ప్రాజెక్టు ద్వారా ప్రైవేట్ పెట్టుబడులను పెద్దఎత్తున ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రాబోయే రోజులలో స్పేస్ సిటీ ద్వారా 25 వేలకోట్ల రూపాయల పెట్టుబడులను స్పేస్ రంగంలో రాబట్టాలని ప్రణాళికలు రచిస్తోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు చెప్తున్నారు. స్పేస్ సిటీ ప్రాజెక్టు ద్వారా ఇంజనీర్లు, సైంటిస్టులు, టెక్నీషియన్లు, డేటా స్పెషలిస్టులు, మిగతా అనుబంధ రంగాల వారికి ఉద్యోగాలు లభిస్తాయని చెప్తున్నారు. మరోవైపు స్పేస్ సిటీ ప్రాజెక్టుకు సంబంధించి ప్రాథమిక సర్వేలు, పర్యావరణ అంచనాలు, స్థానికులతో చర్చలు పూర్తి అయ్యాయి. ఈ నేపథ్యంలో మరో రెండు నెలలలో స్పేస్ సిటీ తొలివిడత ప్రారంభిస్తారని సమాచారం.

# కాపు కాస్తామంటున్న వైసీపీ

## సామాజిక లెక్కల్లో జగన్ టీమ్

గుంటూరు, ఫిబ్రవరి 8,వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొత్త రాజకీయ దారులను వెతుకుతున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆయన ఆలోచనలు సాధారణ విశ్లేషణలకు భిన్నంగా ఉంటాయని, ఓటమి తర్వాత మరింత జాగ్రత్తగా వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారని అనుచరులు అంటున్నారు. రాజకీయాల్లో ఓడిన చోటే తిరిగి బలం పెంచుకోవడం ఒక సంప్రదాయం. జగన్ కూడా అదే మార్గాన్ని ఎంచుకుని, పాత పద్ధతులకు బదులుగా కొత్త వ్యూహాలపై నమ్మకం పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. వైసీపీ ఓటమికి కారణమైన రాజకీయ, సామాజిక పరిణామాలను ఆయన లోతుగా అధ్యయనం చేస్తున్నారని ఇటీవల ఆయన ప్రసంగాలు సూచిస్తున్నాయి.ఈ వ్యూహాల్లో మాజీ మంత్రి అంబటి రాంబాబు) పాత్ర కీలకంగా మారుతోంది. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నప్పటికీ ఆయనకు మంత్రి పదవి దక్కేందుకు మూడున్నర దశాబ్దాలు పట్టింది. వైఎస్సార్ అనుచరుడిగా కాంగ్రెస్‌లో పనిచేసినా, ఉమ్మడి ఏపీలో ఎమ్మెల్యేగా గెలవలేకపోవడం ఆయన రాజకీయ ప్రయాణాన్ని నెమ్మదింపజేసింది. అయితే వైసీపీ ఏర్పడ్డాక జగన్ ఆయనకు ప్రాధాన్యత ఇచ్చారు. 2022లో మంత్రి పదవి ఇవ్వడమే కాకుండా, తాజాగా కాపులలో "టైగర్" అంటూ బిరుదు ఇచ్చి ముందుకు తెచ్చారు.జగన్ రాజకీయ లెక్కల్లో కాపు సామాజిక వర్గం ముఖ్యంగా కనిపిస్తోంది. 2019 ఎన్నికల్లో వైసీపీ గెలుపులో వారి మద్దతు కీలకంగా నిలిచింది. అప్పట్లో ముద్రగడ పద్మనాభం (ఉద్యమం కూడా కలిసివచ్చి, గోదావరి జిల్లాలు ( వైసీపీకి బలంగా మారాయి. కానీ 2024 నాటికి పరిస్థితి పూర్తిగా మారింది. పవన్ కళ్యాణ్ రూపంలో కాపులకు బలమైన నాయకుడు రావడం, ఆయన చంద్రబాబు నాయుడు తో జట్టు కట్టడం వల్ల రాజకీయ సమీకరణలు తారుమారు అయ్యాయి. ఈ మార్పుతో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఈ నేపథ్యంలో అంబటి రాంబాబు ఘటనను జగన్ వ్యూహాత్మకంగా ఉపయోగించుకుంటున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అంబటి కుమార్తె మౌనిక మీడియాతో మాట్లాడుతూ తమపై అధికార దుర్వినియోగం జరుగుతోందని ప్రశ్నించడం కాపు వర్గాల్లో చర్చకు దారి తీసింది. జనసేన మద్దతుతో అధికారంలోకి వచ్చిన టీడీపీ ) తమపైనే బలప్రయోగం చేస్తుందా అనే సందేహాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఇది నేరుగా రాజకీయ నేతలకు కాకపోయినా, కాపు సమాజంలో భావోద్వేగాలను రేకెత్తించడానికే అన్న విశ్లేషణ ఉంది.గుంటూరు జిల్లా లో జగన్ పర్యటన సమయంలో కాపు జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో స్పందన కనిపించిందని అంటున్నారు. అంబటి రాంబాబు భవిష్యత్తులో తన సామాజిక వర్గాన్ని ఎంతవరకు పోలరైజ్ చేయగలుగుతారన్నది కీలక ప్రశ్నగా మారింది. వంగవీటి రంగా అనుచరుడిగా గతంలో కాపునాడు కార్యక్రమాల్లో పనిచేసిన నేపథ్యం ఆయనకు ఉంది. ఇప్పుడు వైసీపీ ఆయనను ముందుకు తెస్తూ కొత్త గుర్తింపునివ్వాలని చూస్తోంది. అంబటి విడుదల తర్వాత ఆయనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆలోచన కూడా పార్టీ వర్గాల్లో ఉంది. కూటమి వర్సెస్ అంబటి అంశం రాబోయే రోజుల్లో మరింత వేడెక్కె అవకాశముంది. ఈ మొత్తం వ్యవహారంలో జగన్ వేసిన అడుగు వ్యూహాత్మకమా కాదా అన్నది రాజకీయ ఫలితాలే తేల్చాలి.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రమోషన్ పొందాలన్నా.. పదవులు దక్కించుకోవాలని అనుకున్నా ప్రత్యర్థి పార్టీల నాయకుల మీద బూతులతో విరుచుకుపడాలి. ఆయా పార్టీల నేతల ఇళ్లపై కర్రలతో దాడులకు దిగాలి. లేకుంటే నిత్యం జగన్మోహన్ రెడ్డికి వీర విధేయుడుగా ఉంటూ ఆయన నామస్మరణ చేయాలి. ఆయన అడుగులకు మడుగులు వత్తాలి. అప్పుడే వారికి పదవులు లభిస్తాయి. పిలిచి మరి పదవులు కట్టబెడతారు. వైయస్సార్ కాంగ్రెస్ ఐదేళ్ల హయాంలో జరిగింది కూడా అదే.ఏదైనా మంత్రి పదవి నిర్వర్తిస్తే వారి శాఖలో ప్రగతి చూస్తారు. కానీ వైసీపీ హయాంలో శాఖల ప్రగతి కంటే ప్రత్యర్థులపై బూతులతో విరుచుకుపడే మంత్రులే అధికం. కొడాలి నానికి తొలి మూడేళ్లు పదవి ఇచ్చారు జగన్. చంద్రబాబుతో పాటు లోకేష్ పై విరుచుకు పడనిదే పొద్దు గడవదు అన్నట్టు ఉండేది కొడాలి నాని పరిస్థితి. ఆ స్థాయిలో జగన్మోహన్ రెడ్డిని మెప్పించారు కనుక కొడాలి నానికి మంత్రి పదవి దక్కింది. ఏకంగా పౌరసరఫరాల శాఖ మంత్రిగా అవకాశం కల్పించారు. అంతెందుకు జోగి రమేష్ విషయంలో కూడా అదే జరిగింది. ఆయన చంద్రబాబు ఇంటి మీదకు కర్రలతో దాడికి తెగబడినందుకే జోగి రమేష్ కు ఏకంగా గృహ నిర్మాణ శాఖ మంత్రిగా క్యాబినెట్ లో చోటు కల్పించారు జగన్మోహన్ రెడ్డి.సొంత సామాజిక వర్గాన్ని జగన్ కోసం కించపరిచారు పేర్ని నాని ఇక అంబటి రాంబాబు గురించి చెప్పనవసరం లేదు. అప్పటికీ ఇప్పటికీ ఆయన నోరు అదుపులోకి రావడం లేదు. పోసాని కృష్ణ మురళి అయితే పవన్ కళ్యాణ్ తో పాటు ఆయన కుటుంబాన్ని నీచాతి నీచంగా దూషించారు. ఏకంగా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కించుకున్నారు.


# చుండ్రుతో జుట్టు ఊడిపోతుందా? అయితే ఈ హెయిర్ ప్యాక్ ట్రై చేయండి !



చుండ్రు అనేది ఒక సాధారణ సమస్య. ఇది జుట్టు కుదుళ్లపై చనిపోయిన చర్మ కణాలు ఎక్కువగా పేరుకుపోవడం వల్ల వస్తుంది. ఇది దురద, చికాకు మరియు తెల్లటి పొలుసులుగా కనిపిస్తుంది. చుండ్రు రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటిల్లో ప్రధానంగా పొడి చర్మం, జిడ్డు చర్మ, మలాసేజియా అనే ఫంగస్, కొన్ని చర్మ వ్యాధులు (సోరియాసిస్, తామర), కొన్ని రసాయనాలకు గురికావడం వల్ల చుండ్రు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. చుండ్రు ఎక్కువైతే జుట్టు సమస్య పెరుగుతుంది. తద్వారా ఎక్కువగా జుట్టు రాలే అవకాశం ఉంది. అయితే కొన్ని రకాల హెయిర్ ప్యాక్స్ ద్వారా చుండ్రు సమస్యలను తగ్గించుకోచ్చు. కోడిగుడ్డు తెల్లసొన , హెన్నా హెయిర్ ప్యాక్ కోడిగుడ్డు తెల్లసొన , హెన్నా రెండూ జుట్టుకు అనేక ప్రయోజనాలను అందిస్తాయి. చుండ్రును తగ్గించడంలో కూడా ఇవి సహాయపడతాయి. కోడిగుడ్డు తెల్లసొన ప్రోటీన్లకు గొప్ప మూలం. ఇది జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఇది చర్మంపై అదనపు నూనెను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. హెన్నా ఒక సహజమైన కండీషనర్. ఇది జుట్టును మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. ఇది చర్మం యొక్క జూఊ ను సమతుల్యం చేయడానికి కూడా సహాయపడుతుంది, ఇది చుండ్రును నివారించడంలో సహాయపడుతుంది. హెన్నాలో యాంటీ ఫంగల్ లక్షణాలు కూడా ఉన్నాయి, ఇవి చుండ్రుకు కారణమయ్యే ఫంగస్‌ను చంపడానికి సహాయపడతాయి. 'ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" హెయిర్ ప్యాక్ ఎలా తయారు చేయాలి? ఈ హెయిర్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. మీకు కావలసిందల్లా కొన్ని సాధారణ పదార్థాలు: "ప్రతిరోజు సబ్బుతోనే స్నానం చేస్తున్నారా?... ఇది తెలుసుకోండి!" ఖనీలివతీవట ఃఎ1 కోడిగుడ్డు తెల్లసొన 2 టేబుల్ స్పూన్ల హెన్నా పొడి 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం (ఐచ్ఛికం) కొద్దిగా నీరు తయారీ విధానం: ఒక గిన్నెలో కోడిగుడ్డు తెల్లసొన మరియు హెన్నా పొడి వేసి బాగా కలపండి. నిమ్మరసం వేసి మళ్ళీ కలపండి. నిమ్మరసం చుండ్రును తగ్గించడంలో సహాయపడుతుంది, కానీ ఇది జుట్టును పొడిగా కూడా చేస్తుంది. కాబట్టి మీకు పొడి జుట్టు ఉంటే, నిమ్మరసం వేయకపోవడమే మంచిది. పేస్ట్ చాలా చిక్కగా ఉంటే, కొద్దిగా నీరు వేసి కలపండి. ఈ మిశ్రమాన్ని మీ జుట్టుకు మరియు కుదుళ్లకు పట్టించండి. 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. గోరువెచ్చని నీటితో మరియు తేలికపాటి షాంపూతో కడగండి. "రాత్రుళ్ళు అసలే నిద్రపోలేకపోతున్నారా? ఇలా చేస్తే మీకు సుఖమైన నిద్ర!" ఉత్తమ ఫలితాల కోసం, వారానికి ఒకసారి ఈ హెయిర్ ప్యాక్ ఉపయోగించండి. మీకు పొడి జుట్టు ఉంటే, హెయిర్ ప్యాక్‌లో కొద్దిగా ఆలివ్ నూనె లేదా కొబ్బరి నూనె వేయవచ్చు. హెయిర్ ప్యాక్ వేసుకున్న తర్వాత మీ జుట్టును కనీసం 24 గంటల వరకు షాంపూ చేయవద్దు. మీకు హెన్నా అలర్జీ ఉంటే, ఈ హెయిర్ ప్యాక్ ఉపయోగించవద్దు. ఇతర చుండ్రు నివారణలు: కోడిగుడ్డు తెల్లసొన . హెన్నా హెయిర్ ప్యాక్‌తో పాటు, చుండ్రును తగ్గించడానికి మీరు ప్రయత్నించగల అనేక ఇతర నివారణలు ఉన్నాయి. వాటిల్లో టీ ట్రీ ఆయిల్ ఒకటి. టీ ట్రీ ఆయిల్‌లో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇది చుండ్రుకు కారణమయ్యే ఫంగస్‌ను చంపడానికి సహాయపడుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్ చర్మం యొక్క జూఊ ను సమతుల్యం చేయడానికి సహాయపడుతుంది. మెంతులలో యాంటీ ఫంగల్ , యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. వేపలో యాంటీ బాక్టీరియల్ , యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ంటలవతీబితిబవఎవనిబి చుండ్రు ఒక సాధారణ సమస్య, కానీ దీనిని సులభంగా నివారించవచ్చు. పైన పేర్కొన్న నివారణలను ప్రయత్నించండి మరియు మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోండి. మీకు తీవ్రమైన చుండ్రు ఉంటే, వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# ప్రతిరోజు సబ్బుతోనే స్నానం చేస్తున్నారా?... ఇది తెలుసుకోండి!

ప్రతిరోజు మనం కచ్చితంగా స్నానం చేయాల్సిందే. ఎక్కడెక్కడో తిరిగివస్తాం. దీంతో దుమ్ము, ధూళి శరీరానికి అతుక్కుపోతాయి. చాలామంది రాత్రివేళ స్నానం చేయకుండా నిద్రపోతారు. కచ్చితంగా రెండుపూటలా స్నానం చేస్తేనే మంచి ఆరోగ్యం మన సొంతమవుతుంది. స్నానానికి సుబ్బ తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదు. సబ్బుతోనే అందరూ స్నానం చేస్తుంటారు. ఎక్కడో మారుమూల పల్లెటూళ్లోను, ఇంకెక్కడో సున్నిపిండితో, శనగపిండితో, ఆయుర్వేద మూలికలతో తయారుచేసినవాటితో స్నానం చేసేవారు ఉంటారు. సబ్బుతో స్నానం చేయడంవల్ల కలిగే నష్టాలను తెలుసుకుందాం. కలిగే నష్టాలు సబ్బు మన రోజువారి జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. ఇది చర్మాన్ని శుభ్రపరచి, బ్యాక్టీరియాను తొలగించడానికి సహాయపడుతుంది. అయితే, అతిగా సబ్బు వాడటం వల్ల చర్మం పొడిబారడం, చికాకు రావడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. చర్మం పొడిబారడం... సబ్బు చర్మంపై ఉన్న సహజ నూనెలను తొలగించడం వల్ల చర్మం పొడిబారి, దురద రావడం, చిటకలు రావడం జరుగుతుంది. చర్మం జూఊ స్థాయిలో మార్పు... సబ్బు చర్మం జూఊ స్థాయిని మారుస్తుంది. ఇది చర్మం రక్షణ కవచాన్ని దెబ్బతీసి, బ్యాక్టీరియా సంక్రమణకు దారితీస్తుంది. ఎక్జిమా, చర్మం అలర్జీలు... కొంతమందికి సబ్బులోని రసాయనాల పట్ల అలర్జీ ఉంటుంది. ఇది ఎక్జిమా, చర్మం ఎర్రబడటం, దురద వంటి సమస్యలకు దారితీస్తుంది "ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" చర్మం ముడతలు పడుతుంది




చర్మం ముడతలు పడటం... అధికంగా సబ్బు వాడటం వల్ల చర్మం ముడతలు పడే ప్రక్రియ వేగంగా జరుగుతుంది. చర్మం సహజ రక్షణ కవచం దెబ్బతింటుంది... చర్మంపై ఉండే సహజ నూనెలు, బ్యాక్టీరియా చర్మాన్ని రక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. సబ్బు వాడటం వల్ల ఈ రక్షణ కవచం దెబ్బతింటుంది. మృదువైన సబ్బును ఎంచుకోండి... కఠినమైన సబ్బుల కంటే మృదువైన సబ్బులు చర్మానికి హాని కలిగించవు. జూఊ బ్యాలెన్స్ సబ్బును ఎంచుకోండి... చర్మం జూఊ స్థాయిని కాపాడే సబ్బులను ఎంచుకోవాలి. పారబెన్స్, సల్ఫేట్స్ లేని సబ్బులను ఎంచుకోకపోతే వీటిల్లో ఉండే రసాయనాలు చర్మానికి హాని కలిగిస్తాయి. సహజ సబ్బులను ఎంచుకోండి.. ఆవాలు, వేప, కలబంద వంటి సహజ పదార్థాలతో తయారైన సబ్బులు చర్మానికి మంచివి. ఎప్పుడు సబ్బు వాడకూడదంటే.. చర్మం చాలా పొడిగా ఉన్నప్పుడు... పొడి చర్మం ఉన్నవారు రోజుకు ఒకసారి మాత్రమే సబ్బు వాడాలి. చర్మంపై ఏదైనా ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు... ఇన్ఫెక్షన్ ఉన్న చర్మంపై సబ్బు వాడటం వల్ల ఇన్ఫెక్షన్ మరింత తీవ్రమవుతుంది. చర్మం చాలా సున్నితంగా ఉన్నప్పుడు... సున్నితమైన చర్మం ఉన్నవారు సబ్బు బదులు క్లెన్సర్‌లను వాడాలి. సబ్బు మన శరీరాన్ని శుభ్రపరచడానికి ఉపయోగపడుతుంది అయితే, అతిగా వాడటం వల్ల చర్మానికి హాని కలిగిస్తుంది. కాబట్టి, సబ్బును జాగ్రత్తగా ఎంచుకుని, తగిన మోతాదులో వాడాలి. చర్మ సంబంధిత సమస్యలు ఉన్నట్లయితే, చర్మ వైద్యునిని సంప్రదించడం ఉత్తమం.

# రోజూ నాలుగు ఈ ఆకులు తినండి.. మీ ఆరోగ్యంలో గొప్ప మ్యాజిక్ చూస్తారు.!

పుదీనా ఒక సుగంధ భరితమైన, బహుళ ప్రయోజనకరమైన మొక్క దీనిని వంటలలో, టీలలో, అనేక ఇతర ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. పుదీనాలో అనేక పోషకాలు , ఔషధ గుణాలు ఉన్నాయి, ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. దీనిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ బి6, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. తరచూ పుదీనాను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పుదీనా ఆరోగ్య ప్రయోజనాలు: పుదీనా జీర్ణక్రియకు చాలా మంచిది. ఇది కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం, కడుపు నొప్పిని తగ్గిస్తుంది. పుదీనాలోని మెంథాల్ అనే సమ్మేళనం జీర్ణశయాంతర కండరాలను సడలించడం ద్వారా జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల వికారం, వాంతులను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ప్రయాణ సమయంలో వచ్చే వికారం , గర్భిణీ స్త్రీలలో ఉదయం వేళ వచ్చే వికారం కోసం ఇది ఒక సహజ నివారణగా ఉపయోగపడుతుంది. పుదీనా నోటి దుర్వాసనను పోగొడుతుంది. చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది నోటిలోని బ్యాక్టీరియాను చంపడానికి సహాయపడుతుంది. అందుకే దీనిని టూత్‌పేస్ట్‌లు, మౌత్ వాష్‌లలో ఉపయోగిస్తారు. ంశ్రీబనీ ఖీవజీట "కళ్ళవాపు, నొప్పి... ఆర్థరైటిస్ తో సంబంధం!" పుదీనాలోని మెంథాల్ తలనొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. పుదీనా నూనెను నుదిటిపై రాసుకుంటే తలనొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. పుదీనా శ్వాసకోశ సమస్యలైన జలుబు, దగ్గు, ఆస్తమా మరియు బ్రోన్కైటిస్ నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇది శ్వాసనాళాలను తెరిచి శ్వాస తీసుకోవడాన్ని సులభతరం చేస్తుంది. పుదీనాలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. పుదీనా యొక్క సువాసన ఒత్తిడిని మరియు ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుంది. పుదీనా టీ తాగడం లేదా పుదీనా నూనెను ఉపయోగించడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. పుదీనా చర్మానికి కూడా చాలా మంచిది. ఇది మొటిమలు, మచ్చలు మరియు ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. పుదీనాలోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. దీనిని తరచూ తీసుకోవడం వల్ల జీర్ణక్రియను మెరుగుపరచడం ద్వారా , ఆకలిని నియంత్రించడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది . కొన్ని అధ్యయనాల ప్రకారం, పుదీనా జ్ఞాపకశక్తిని , మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. "ఈ రాశులు 10 రోజుల్లో ధనవంతులవుతారు... మాట తప్పనన్న శుక్రాచార్యులు" పుదీనాను ఎలా తీసుకోవాలి? పుదీనా ఆకులను వేడి నీటిలో వేసి టీ తయారు చేసుకోవచ్చు.

# కళ్ళవాపు, నొప్పి... ఆర్థరైటిస్ తో సంబంధం!



ఆర్థరైటిస్ తో బాధపడుతున్నారా? కీళ్ల నొప్పులు, కాళ్ల నొప్పులు ఉన్నా పెయిన్ కిల్లర్లు వేసుకుంటూ నిర్లక్ష్యం చేస్తున్నారా? అయితే అది ఏమాత్రం మంచిది కాదు. ఇక ఆర్థరైటిస్ ఉంటే శరీర భాగాలలో వాపు, నొప్పి దీర్ఘకాలికంగా కలుగుతుంది అనే విషయం ప్రతి ఒకరు తప్పనిసరిగా తెలుసుకోవాలి. ఆర్థరైటిస్ ను నిర్లక్ష్యం చేయటం డేంజర్ అని తెలుసుకోవాలి. ఆర్థరైటిస్ తో కంటి సమస్యలు ఆర్థరైటిస్ ప్రధానంగా చేతులు, కాళ్లు, మణికట్టు, పాదాలు వంటి శరీరంలోని కీళ్ళను ప్రభావితం చేస్తుందని చాలామంది భావిస్తారు. కానీ కొన్నిసార్లు ఇది కళ్ళతో సహా ఇతర శరీర భాగాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఆర్థరైటిస్ కళ్ళను చాలా దారుణంగా ప్రభావితం చేస్తుంది. ఆర్థరైటిస్ తో బాధపడేవారు కంటి సమస్యలను కూడా ఎదుర్కొంటారు. ఇది ఎముకల చివరలను కప్పి ఉంచే బంధన కణజాలాన్ని దెబ్బతీస్తుంది. "ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" ఆర్థరైటిస్ తో డ్రై ఐ సమస్య ఈ బంధన కణజాలం ఎక్కువగా కొలాజిన్ అనే పదార్థంతో తయారవుతుంది. ఇక ఆర్థరైటిస్ తో బాధపడుతున్న వారు చాలామంది కళ్ళు పొడిబారుతున్న సమస్యలను ఎదుర్కొంటారు. ఇది పురుషులతో పోల్చుకుంటే మహిళల్లోనే ఎక్కువగా ఉంటుంది. దీనిని చికిత్స చేయకుండా వదిలేస్తే డ్రై ఐ సమస్య అసౌకర్యంగా ఉండటమే కాకుండా ఇన్ఫెక్షన్లు మరియు కార్నియల్ మచ్చలకు దారితీస్తుంది. ఆర్థరైటిస్ ను కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చెయ్యొద్దు ఆర్థరైటిస్ తో బాధపడే వారిలో కళ్ళ వాపు విపరీతమైన నొప్పి అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఇది దృష్టి సమస్యలకు దారితీస్తుంది. తీవ్రమైన కంటినొప్పిని కలిగిస్తుంది. వెలుగును చూడలేనంత సున్నితంగా కంటిని మారుస్తుంది. కాబట్టి ఆర్థరైటిస్ తో బాధపడేవారు కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు. ఒక్కోసారి ఆర్థరైటిస్ కారణంగా గ్లోకోమా సమస్యతో కూడా బాధపడే ప్రమాదం ఉంటుంది. చూపు కోల్పోయే ప్రమాదం.. తస్మాత్ జాగ్రత్త కంటిపైన విపరీతమైన ఒత్తిడి పెరిగి కంటి నరాలు దెబ్బతింటాయి. ఆప్టిక్ నరాలు దెబ్బ తినడం వల్ల దృష్టి నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది. ఒక్కోసారి చూపు కోల్పోయే ప్రమాదం వస్తుంది. కనుక ఆర్థరైటిస్ బాధితులు కళ్ళ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. నేత్ర వైద్యుని సంప్రదించి చికిత్స తీసుకోవడం మాత్రమే కాకుండా ఆర్థరైటిస్ ను కంట్రోల్ చేయడానికి తప్పనిసరిగా మందులు వాడాలి.

# అన్నం తినేటప్పుడు, తిన్న తర్వాత మంచినీరు తాగుతున్నారా? ఇది తెలుసుకోండి!

మనిషి శరీరానికి మంచినీరు ఎంతో అవసరం. ఆహారం లేకపోయినా జీవించవచ్చుకానీ నీరు లేకుండా జీవించలేం. అందుకే మంచినీటికి అంత ప్రాధాన్యత. ఇప్పటికీ మంచినీటి కోసమే దేశాల మధ్య యుద్ధాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో కూడా నీటికోసమే యుద్ధాలు జరగబోతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కనీసం ప్రతిరోజు 8 గ్లాసుల నీరు లేదంటే 3 నుంచి 4 లీటర్ల మంచినీరు తాగుతుండాలని వైద్యులు చెబుతుంటారు. భోజనం చేసే సమయంలో ఎక్కువమంది మంచినీరు తాగుతుంటారు. అందులోను చాలా ఎక్కువగా తాగుతుంటారు. మరికొందరు తిన్న వెంటనే తాగుతారు. వాస్తవానికి ఇలా తాగకూడదు. ఈ రెండూ తప్పుడు నిర్ణయాలే. ఇలా తాగాలని ఏ వైద్యులు చెప్పలేదు. తినేటప్పుడు, తిన్న తర్వాత మంచినీరు తాగడంవల్ల కొన్ని అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. వాటిగురించి తెలుసుకుందాం. తినేటప్పుడు నీరు తాగితే ఏమవుతుంది? జీర్ణక్రియ మందగిస్తుంది... నీరు జీర్ణరసాలను పలుచన చేస్తుంది. దీంతో ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. పోషకాలు శోషణం తగ్గుతుంది... జీర్ణం సరిగా జరగకపోతే ఆహారంలోని పోషకాలు శరీరంలోకి సరిగ్గా అవసోషణ అవవు. కడుపు ఉబ్బరం, గ్యాస్... నీరు జీర్ణవ్యవస్థలోని వాయువులను పెంచి కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలకు దారితీస్తుంది. ఎసిడిటీ... కొంతమందికి ఎసిడిటీ సమస్య మరింత తీవ్రమవుతుంది. ఇ'ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" నీరు ఎప్పుడు తాగాలంటే? భోజనానికి 30 నిమిషాల ముందు... భోజనానికి 30 నిమిషాల ముందు ఒక గ్లాసు నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. భోజనం తర్వాత 30 నిమిషాల తర్వాత... భోజనం పూర్తయిన తర్వాత కనీసం 30 నిమిషాల వ్యవధి ఉండాలి. ఆ తర్వాతే నీరు తాగాలి. కొన్ని రకాల ఆహారాలను తిన్న తర్వాత వెంటనే నీరు తాగడం వల్ల ఎక్కువ సమస్యలు ఉండవు. ఒకేసారి ఎక్కువ నీరు తాగకూడదు. మీకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే వైద్యుని సలహా తీసుకోవడం మంచిది. ఆ ప్రకారం మంచినీరు తీసుకోవాలి. అన్నం తినేటప్పుడు లేదా తిన్న వెంటనే నీరు తాగడం ఆరోగ్యకరమైన అలవాటు కాదు. జీర్ణక్రియ సక్రమంగా జరగడానికి, పోషకాలు సరిగ్గా శోషణ అవ్వడానికి భోజనానికి ముందు లేదా తర్వాత కొంత సమయం తీసుకొని నీరు తాగడం మంచిది.



# స్పోర్ట్స్ న్యూస్

## ఈ బుడ్డోడు.. ఫ్యూచర్ భారత్



పాట్నా,ఫిబ్రవరి 8, భారతీయులు ఎవరినైనా ప్రేమిస్తే గుండెల్లో స్థానం ఇస్తారు. ఆ ప్రేమ పెరిగిపోతే గుడి కూడా కట్టేస్తారు. ఇప్పుడు యువభారత్లో సంచలన ఆటగాడు వైభవ్ సూర్య వంశీ కి అభిమానులు కచ్చితంగా గుడి కడతారు. ఇందులో ఏమాత్రం అనుమానం లేదు..ఐపీఎల్ లో ఆడుతున్నప్పుడు రాజస్థాన్ జట్టు తరుపున సెంచరీ చేశాడు వైభవ్ సూర్య వంశీ. కేవలం 14 సంవత్సరాలు దాటని వయసులో అతడు ఆ ఘనత అందుకున్నాడు. ప్రపంచ స్థాయి మేటి బౌలర్లను ఓడించి సత్తా చూపించాడు. తద్వారా తను ఎంత ప్రమాదకరమైన ఆటగాడినో నిరూపించాడు.వైభవ్ సూర్య వంశి. అతడికి ఇంకా నూనూగు మీసాలు కూడా రాలేదు. తన తోటి పిల్లలు పాఠశాలల్లో పుస్తకాలతో కుస్తీ పడుతుంటే.. ఇతడేమో బ్యాట్ చేత పట్టుకొని ఆడుతున్నాడు. పాఠశాలలకు బదులుగా నెట్స్ లో తీవ్రంగా సాధన చేస్తున్నాడు. టోర్నీల పేరుతో దేశ విదేశాలు తిరుగుతున్నాడు. అతడు ఇప్పుడు ఏకంగా భారత జట్టుకు భవిష్యత్తు ఆశాకిరణం మాదిరిగా కనిపిస్తున్నాడు.ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన అండర్ 19 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ లో వైభవ్ సూర్య వంశీ 175 పరుగులు చేశాడు. టీం ఇండియాను విజేతగా నిలిపాడు. అయితే ఇంతటితోనే వైభవ్ సూర్య వంశీ ఆగిపోలేదు. అనేక రికార్డులను బద్దలు కొట్టాడు. ముఖ్యంగా పాకిస్తాన్ క్రికెటర్ బాబర్ ఆజామ్ సాధించిన ఘనతను జస్ట్ పక్కన పెట్టాడు. విధ్వంసానికి పరాకాష్టగా బ్యాటింగ్ చేసి సరికొత్త చరిత్ర సృష్టించాడు.వైభవ్ సూర్య వంశీ 175 పరుగులు చేయడం ద్వారా అనేక రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. అండర్ 19 వరల్డ్ కప్ ప్లే ఆఫ్ లో తొలిసారి 150+ పరుగులు చేసిన ఆటగాడిగా వైభవ్ సూర్య వంశీ నిలిచాడు. 2014లో దుబాయ్ లో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో ఆస్ట్రేలియాపై వెస్టిండీస్ ఆటగాడు నికోలస్ పూరన్ 143 పరుగులు చేశాడు. 2012లో జరిగిన ఫైనల్ మ్యాచ్లో ఆస్ట్రేలియా పై భారత ఆటగాడు ఉన్ముక్త్ 111× పరుగులు చేశాడు.2002 లో ఇంగ్లాండ్ జట్టుపై అంబటి రాయుడు 177× పరుగుల తర్వాత యూత్ వన్డేలో వైభవ్ సూర్య వంశీ చేసిన 175 పరుగులు.. సెకండ్ హైయెస్ట్ స్కోర్ గా కొనసాగుతున్నాయి. గత ఏడాది డిసెంబర్లో దుబాయ్ లోని యూఏఈ జట్టుపై సూర్యవంశీ 171 పరుగులు చేశాడు. తద్వారా ఈ జాబితాలో రెండు, మూడు స్థానాలలో అతడు కొనసాగుతున్నాడు..వైభవ్ సూర్య వంశీ వయసు ప్రస్తుతం 14 సంవత్సరాల 316 రోజులు. అండర్ ప్రపంచ కప్ లో ఫైనల్ మ్యాచ్లో సెంచరీ చేసిన అతి తక్కువ వయసున్న ఆటగాడు గతంలో ఈ రికార్డు పాకిస్తాన్ ఆటగాడు బాబర్ అజామ్ పేరు మీద ఉండేది. 2010లో వెస్టిండీస్ జట్టుపై 15 సంవత్సరాల 92 రోజుల్లో అతడి సెంచరీ చేశాడు. సూర్య వంశీ (4), నజ్ముల్(1) మాత్రమే 15 సంవత్సరాలు నిండకముందు యూత్ వన్డేలలో సెంచరీలు సాధించారు.గత ఏడాది డిసెంబర్లో విజయ్ హజారే ట్రోఫీలో అరుణాచల్ ప్రదేశ్ జట్టుపై జరిగిన మ్యాచ్లో వైభవ్ సూర్య వంశీ 14 సంవత్సరాల 272 రోజుల వయసులో సెంచరీ చేశాడు.వైభవ్ సూర్య వంశీ 55 బంతుల్లో సెంచరీ చేశాడు. అయితే ఇతర కంటే ముందు విల్ మలాజ్ జుక్ అనే ఆస్ట్రేలియా క్రీడాకారుడు ఈ ఏడాది జరిగిన మ్యాచ్లో జపాన్ మీద 51 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. పాకిస్తాన్ ఆటగాడు కాసిం అక్రమ్ శ్రీలంక మీద 63 బంతుల్లో సెంచరీ చేశాడు. బెన్ మేయెస్ అనే ఇంగ్లాండ్ ఆటగాడు స్కాట్లాండ్ మీద ప్రస్తుత అండర్ 19 వరల్డ్ కప్ లో 65 బంతుల్లో సెంచరీ చేశాడు. భారతదేశానికి చెందిన రాజ్ బవా అనే ఆటగాడు 2022లో ఉగాండా జట్టుపై 69 బంతుల్లో సెంచరీ చేశాడు.


## నెదర్లాండ్స్‌పై పాక్ విజయం.. స్వల్ప లక్ష్యాన్ని అతికష్టంగా చేధించిన పాక్

టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా నెదర్లాండ్స్-పాకిస్తాన్ మధ్య శనివారం జరిగిన మ్యాచులో పాక్ విజయం సాధించింది. నెదర్లాండ్స్ నిర్దేశించిన స్వల్ప లక్ష్యాన్ని అతికష్టమ్మీద చేధించింది పాక్. ఈ రెండు జట్లకు ఇది టోర్నీలో తొలి మ్యాచ్. తొలుత టాస్ గెలిచిన పాకిస్తాన్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ 19.5 ఓవర్లలో 147 పరుగులకే ఆలౌటైంది. నెదర్లాండ్స్ బ్యాటర్లలో స్కాట్ ఎడ్వర్డ్స్ 37 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, బాస్ డీ లీడే 30 పరుగులు, మేఖేల్ లెవిట్ 24 పరుగులు, కోలిన్ అకెర్మాన్ 20 పరుగులు సాధించారు.మిగతా బ్యాటర్లు తక్కువ పరుగులకే వెనుదిరిగారు. పాక్ బౌలర్లలో సల్మాన్ మీర్జా 3 వికెట్లు తీయగా, మిగతా బౌలర్లు తలో వికెట్ తీశారు. అనంతరం 148 పరుగుల స్వల్ప టార్గెట్‌తో లక్ష్య చేధనకు దిగిన పాక్ ఒక దశలో ఓటమి ఖాయం అనిపించే స్తితికి చేరుకుంది. కానీ, 19వ ఓవర్ పాక్‌ను విజయానికి చేర్చింది. నెదర్లాండ్స్ బౌలర్ లోగాన్ వాన్ బీక్ 24 పరుగులిచ్చాడు. లేకుంటే ఈ మ్యాచులో పాక్ ఓటమి చవిచూసేదే. ఒక రకంగా చిన్న జట్టు అయిన నెదర్లాండ్స్.. పాక్‌కు ముచ్చెమటలు పట్టించింది. పాక్ ఓపెనర్ ఫర్హాన్ 47 పరుగులు (31 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్‌గా నిలవగా, మరో ఓపెనర్ ఆయుబ్ 24 (13 బంతులు) పరుగులు చేసి పాక్ స్కోరును ముందుకు నడిపించాడు. అయితే, వీరి తర్వాత వచ్చిన కెప్టెన్ సల్మాన్ ఆఘా 12 పరుగులు మాత్రమే చేయగా, బాబర్ ఆజం 15 పరుగులే చేశాడు.మరో స్టార్ ఆటగాడు ఉస్మాన్ ఖవాజా డకౌట్ అయ్యాడు. చివర్లో ఫాహిమ్ అష్రఫ్ 11 బంతుల్లో 29 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడటం వల్ల పాక్ అతికష్టమ్మీద గెలిచింది. 19.3 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 148 పరుగులతో లక్ష్యాన్ని చేధించింది. ఇక నెదర్లాండ్స్ బౌలర్లలో ఆర్యత్ దత్ రెండు వికెట్లు తీయగా, పాల్ వాన్ మరో రెండు వికెట్లు తీశాడు. లోగాన్, క్లైలీ, వాన్ డెర్ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచులో పాక్ గెలిచినప్పటికీ.. పసికూన నెదర్లాండ్స్ పోరాట పటిమ ఆకట్టుకుంది.




## ఆ తప్పిదంతోనే గెలిచే మ్యాచ్‌లో ఓడాం: నెదర్లాండ్స్ కెప్టెన్

చిన్న చిన్న తప్పిదాలే తమ ఓటమిని శాసించాయని నెదర్లండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ అన్నాడు. బ్యాటింగ్‌లో అదనపు పరుగులు చేసినా.. బౌలింగ్‌లో తప్పిదాలు చేయకపోయినా ఫలితం మరోలా ఉండేదని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా కొలంబో వేదికగా శనివారం జరిగిన ఆరంభ మ్యాచ్‌లో పాకిస్థాన్ 3 వికెట్ల తేడాతో నెదర్లాండ్స్‌ను ఓడించింది.148 పరుగుల లక్ష్యఛేదనలో ఓ దశలో 114 పరుగులకే 7 వికెట్లు కోల్పోయిన పాకిస్థాన్ ఓటమి దిశగా సాగింది. కానీ ఫహీమ్ అష్రఫ్(11 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 29 నాటౌట్)అద్భుతమైన బ్యాటింగ్‌తో పాకిస్థాన్‌ను గట్టెక్కించాడు. 19వ ఓవర్ ముందు వరకు విజయం దిశగా సాగిన నెదర్లండ్స్ చివరకు ఓటమికి తల వంచింది. వాన్ బీక్ వేసిన ఈ ఓవర్‌లో ఫహీమ్ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను లాంగాఫ్‌లో నెదర్లాండ్ ఫీల్డర్ వదిలేసాడు. ఈ అవకాశంతో చెలరేగిన ఫహీమ్ రెండు మూడు సిక్స్‌లు, ఓ బౌండరీ సాయంతో 24 పరుగులు పిండుకొని పాకిస్థాన్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన నెదర్లండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ అనవసర తప్పిదాలతోనే గెలిచే మ్యాచ్‌లో ఓటమిపాలయ్యామని తెలిపాడు. 'మేం అత్యుత్తమ ప్రదర్శన చేయలేకపోయాం. ఈ మ్యాచ్‌లో ఓడినా.. గెలుపు కోసం పోరాడిన మా ఆటగాళ్లను అభినందించాలి. కొన్ని చిన్న చిన్న తప్పులు మమ్మల్ని దెబ్బతీశాయి. 160 పరుగులు చేసి ఉంటే మాకు మంచి అవకాశం ఉండేదని భావించాం.మేం ఇంకాస్త మెరుగ్గా బౌలింగ్ చేయాల్సి ఉండేది. మా బౌలర్ల అద్భుత ప్రదర్శనలు మమ్మల్ని మ్యాచ్‌లో నిలబెట్టాయి. ఇది మంచి వికెట్, పాకిస్థాన్ ఒక దశలో బంతికి ఒక పరుగు చేసే స్థితికి చేరుకుంది. కానీ అప్పుడు మేము ఒక మెయిడెన్ ఓవర్ వేయడంతో మా వాళ్ళు మళ్ళీ ఊపు అందుకున్నారు.'అని స్కాట్ ఎడ్వర్డ్స్ చెప్పుకొచ్చాడు.పాకిస్థాన్ విజయంలో కీలక పాత్ర పోషించిన ఫహీమ్ అష్రఫ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ.. ఉత్కంఠ మ్యాచ్‌లు తమకు అలవాటేనని తెలిపాడు. 'గతేడాది కాలంగా మేము ఇదే తరహా క్రికెట్ ఆడుతున్నాం. హృదయ స్పందనలు పెరగడం, తగ్గడం మాకు అలవాటే. ఇలాంటి పరిస్థితులు ఎన్నో ఎదుర్కొన్నాం.వికెట్లు కాపాడుకోవడం గురించి నేను, షాహీన్ మాట్లాడుకున్నాం. ఏదో ఒక ఓవర్‌లో లక్ష్యాన్ని ఛేదించగలమని మాకు తెలుసు. బంతి గాలిలో ఉన్నప్పుడు, అది ఎక్కడ పడుతుందా? అని ఆందోళనగా ఉంటుంది. వీలైనంత త్వరగా మ్యాచ్‌లను ముగించాలన్నదే మా ప్రయత్నం. కానీ ఇలాంటి పరిస్థితుల్లో నిగ్రహం కోల్పోకుండా ఉండటం ముఖ్యం.'అని ఫహీమ్ చెప్పుకొచ్చాడు.




## శ్రీలంక ఈ-మెయిల్, ఐసీసీ ఆంక్షల భయం.. భారత మ్యాచ్ బాయ్‌కాట్‌పై పునరాలోచనలో పాకిస్థాన్..!




టీ20 ప్రపంచకప్ సందడి మొదలైంది. లీగ్ మ్యాచ్‌లతో, ఆటగాళ్ల మెరుపులతో స్టేడియాలు దద్ధరిల్లిపోతున్నాయి. కానీ, అభిమానుల దృష్టి మాత్రం భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌పైనే ఉంది. భారత జట్టుతో ఆడబోమని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తేల్చి చెప్పడంతో ఫిబ్రవరి 15న ఏం జరుగనుంది? అని అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో పాక్ బోర్డు పట్టు సడలించనుందని సమాచారం. ఐసీసీ ఆంక్షలతో కోట్లాది రూపాయలు కోల్పోవాల్సి వస్తుందనే భయానికి తోడు.. లాహోర్ దాడిని గుర్తు చేస్తూ శ్రీలంక క్రికెట్ రాసిన మెయిల్‌తో పీసీబీ పునరాలోచనలో పడినట్టుగా తెలుస్తోంది.పొట్టి ప్రపంచకప్‌లో భారత్, పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్‌పై ఉత్కంఠ కొనసాగుతోంది. బంగ్లాదేశ్‌కు మద్దతుగా కొలంబోలో ఫిబ్రవరి 15న భారత జట్టుతో ఆడాల్సిన మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తామని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రకటించడమే అందుకు కారణం. అయితే.. ఎంపిక పద్ధతిన వరల్డ్‌కప్‌లో ఆడాలనుకుంటున్న పాకిస్థాన్‌పై భారీ ఆంక్షలు తప్పవని ఐసీసీ స్పష్టం చేసింది. ఆతిథ్య శ్రీలంక బోర్డు సైతం ఇండియాతో ఆడాలని కోరింది. లేదంటే ఆర్ధికంగా నష్టపోవడమే కాకుండా.. పరువూ పోతుందని పాక్ బోర్డును లంక క్రికెట్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో పునరాలోచనలో పడిన పీసీబీ చీఫ్ మొహ్సిన్ నఖ్వీ ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు సిద్ధమవుతున్నాడట.'శ్రీలంక ప్రభుత్వంలోనే కాదు.. ఆ దేశం జట్టుతోనూ పాకిస్థాన్ సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తోంది. లంక బోర్డు పంపిన ఈమెయిల్‌ను తేలికగా తీసుకోవడానికి లేదు. ఇప్పటికే శ్రీలంక బోర్డు అధ్యక్షుడు షమ్మీ సిల్వా పాక్ క్రికెట్ చీఫ్ మొహ్సిన్ నఖ్వీతో నేరుగా మాట్లాడాడు. ఈసాక్ పాక్ క్రికెట్ అవసరం తమకు ఏర్పడిందని, భారత్ ? పాకిస్థాన్ మ్యాచ్ జరుగకుంటే తాము భారీగా నష్టాలు చవిచూడాల్సి వస్తుందని ఆయన వాపోయాడు. దాంతో.. ఇండియా మ్యాచ్ బాయ్‌కాట్ విషయంపై పాక్ పునరాలోచనలో పడింది. ఈ విషయంపై ప్రభుత్వంతో మాట్లాడుతానని శ్రీలంక బోర్డు అధ్యక్షుడికి నఖ్వీ మాటిచ్చాడు. లంక ఈమెయిల్‌ను ప్రధాని దృష్టికి తీసుకెళ్లి.. సోమవారం లోపు ప్రకటన చేస్తామని ఆయన చెప్పాడు' అని పాక్ బోర్డు సన్నిహిత వర్గాలు తెలిపాయి.నిరుడు నవంబర్‌లో పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన శ్రీలంక.. భద్రత విషయంలో రాజీ పడాల్సి వచ్చింది. స్టేడియానికి సమీపంలో బాంబు పేలుడతో భయాందోళనకు లోనైన లంక ఆటగాళ్లు సిరీస్ మధ్యలోనే స్వదేశం వచ్చేయాలనుకున్నారు. కానీ, పాక్ బోర్డు అభ్యర్థనతో తమ క్రికెటర్లను సిరీస్ ముగిశాకే రావాల్సిందిగా లంక బోర్డు ఆదేశించింది. సో.. ఇప్పుడు తమ దేశంలో నిర్వహిస్తున్న వరల్డ్‌కప్ మ్యాచ్‌ను పాక్ బాయ్‌కాట్ చేయడంపై లంక క్రికెట్ అభ్యంతరం వ్యక్తం చేసింది.

## ఆతిథ్య జట్లను వేధిస్తున్న గాయాలు.. వరల్డ్‌కప్ నుంచి వైదొలిగిన పేస్ అస్త్రాలు..!



పొట్టి ప్రపంచకప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న భారత్, శ్రీలంకను గాయాలు వెంటాడుతున్నాడు. పదో సీజన్‌లో ట్రోఫీపై కన్నేసిన ఇరుజట్లు అనూహ్యంగా కీలక పేసర్లను కోల్పో యాయి. లీగ్ దశలో తొలి మ్యాచ్‌కు ముందే పేస్ సంచలనాలు టోర్నీ నుంచి నిష్క్రమించారు. టీమిండియా ఆల్‌రౌండర్ హర్షిత్ రానా మోకాలి గాయంతో వైదొలగగా.. కో -హోస్ట్ లంకకు ఇషాన్ మలింగ దూరమయ్యాడు. దాంతో, హర్షిత్‌పై భారీ అంచనాలు పెట్టుకున్న భారత్. మలింగను ఆయుధంగా ప్రయోగించాలనుకున్న లంకకు పెద్ద షాక్ తగిలింది.స్వదేశం పొట్టి వరల్డ్‌కప్ ట్రోఫీని ముద్దాడాలనే లక్ష్యంతో పటిష్టమైన స్క్వాడ్‌తో బరిలోకి దిగిన భారత్, శ్రీలంకకు తొలి మ్యాచ్‌కు ముందే బిగ్ షాక్. సూపర్ ఫామ్‌లో ఉన్న భారత పేస్ సంచలనం హర్షిత్ రానా మెగా టోర్నీకి దూరమయ్యాడు. దక్షిణాఫ్రికాతో వామప్ మ్యాచ్ అనంతరం గాయపడిన రానా.. కోలుకోకపోవడంతో మహమ్మద్ సిరాజ్‌ను ఎంపిక చేశారు సెలెక్టర్లు. తాజాగా శ్రీలంక సైతం యార్కర్ స్పెషలిస్ట్ ఇషాన్ మలింగ సేవల్ని కోల్పోయింది. వరల్డ్‌కప్ సన్నాహకాల్లో భాగంగా ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో ఎడమ భుజం ఎముక స్థానభ్రంశం చెందడంతో మైదానం వీడిన ఇషాన్ కోలుకోలేదు. దాంతో.. అతడి స్థానంలో ప్రమోద్ మధుషాన్ స్క్వాడ్‌లోకి వచ్చాడు.ఇంగ్లండ్ సిరీస్‌లో ఆడిన అతడిని వరల్డ్‌కప్‌కోసం తీసుకోలేదు. కానీ, అనూహ్యంగా ఇషాన్ మలింగ గాయపడడంతో మధుషాన్‌కు అవకాశం లభించింది. ఎనిమిది టీ20ల అనుభవమే ఉన్న మధుషాన్ ..12 వికెట్లు పడగొట్టాడు. మెగా ఈవెంట్‌లో పథిరన, చమీరతో కలిసి అతడు పేస్ దళంలో కీలకం కానున్నాడు. తొలి మ్యాచ్‌లో లంక ఫిబ్రవరి 8న ఐర్లాండ్‌ను ఢీకొట్టనుంది.శ్రీలంక టీ20 ప్రపంచకప్ స్క్వాడ్ : దసున్ శనక(కెప్టెన్), పథుమ్ నిశాంక, కమిల్ మిశార, కుశాల్ మెండిస్, కమిందు మెండిస్, కుశాల్ జనిత్ పెరీరా, చరిత అసలంక, జనిత్ లియానగే, పవన్ రత్ననాయకే, వనిందు హసరంగ, దునిత్ వెల్లలాగే, మహీశ్ థీక్షణ, దుశ్మంత చమీర, మథీశ పథిరన, ప్రమోద్ మధుషాన్.భారత టీ20 ప్రపంచకప్ స్క్వాడ్ : అభిషేక్ శర్మ, సంజూ శాంసన్(వికెట్ కీపర్), ఇసాన్ కిషన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్, శివం దూబే, కుల్దీప్ యాదవ్, బుమ్రా, అర్షదీప్ సింగ్. వరుణ్ చక్రవర్తి. సిరాజ్.

## పాకిస్థాన్ యూ-టర్న్ తీసుకోవాల్సిందే: భారత మాజీ క్రికెటర్

టీ20 ప్రపంచ కప్ 2026 సమరం నేడు(ఫిబ్రవరి 7) ఘనంగా ప్రారంభం కాబోతోంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో అందరి కళ్లు భారత్-పాక్ పోరుపైనే ఉన్నాయి. అయితే రాజకీయ కారణాలతో భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తామన్న పాకిస్థాన్ ప్రకటన క్రీడా ప్రపంచంలో ప్రకంపనలు సృష్టించింది. ఈ వివాదంపై టీమిండియా మాజీ స్టార్ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తనదైన శైలిలో స్పందించారు.పాకిస్థాన్ ప్రభుత్వం ప్రస్తుతం భారత్‌తో మ్యాచ్ ఆడబోమని చెబుతున్నప్పటికీ.. అది కేవలం తాత్కాలికమేనని ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డారు. ఐసీసీ నిబంధనల ప్రకారం టోర్నీలో నచ్చిన జట్లతోనే ఆడటంపై అవకాశం లేదని.. ఇలా చేస్తే పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై భారీ జరిమానాలు లేదా నిషేధం విధించే ప్రమాదం ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ ఒత్తిడి కారణంగా పాక్ చివరి నిమిషంలో ఖచ్చితంగా యూ-టర్న్ తీసుకుని మైదానంలోకి దిగుతుందని జోస్యం చెప్పారు.పాకిస్థాన్ ఒకవేళ ఆడేందుకు ఒప్పుకున్నా ప్రస్తుత భారత్ జట్టును ఎదుర్కోవడం వారికి అంత సులభం కాదని ఇర్ఫాన్ పఠాన్ విశ్లేషించారు. 2025 ఆసియా కప్‌లో భారత్ వరుసగా మూడుసార్లు పాకిస్థాన్‌ను చిత్తు చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.



# సినిమా



## అనుపమని దూరం పెట్టారెందుకు..?



టాలీవుడ్ లో ఆల్రెడీ ఆడియన్స్ ని ఇంప్రెస్ చేసి పాపులారిటీ తెచ్చుకున్న అనుపమ పరమేశ్వరన్ సడెన్ గా ఏమైందో ఏమో గ్రాఫ్ డౌన్ అవుతూ వచ్చింది. అలా ఊహించని విధంగా అమ్మడికి ఇక్కడ అవకాశాలు లేని విధంగా పరిస్థితి మారింది. ఒకప్పుడు యువ హీరోల సినిమాల్లో అనుపమ బెస్ట్ ఆప్షన్ అనిపించేలా చేసుకోగా రాను రాను అమ్మడు టాలీవుడ్ కి దూరం అవుతూ వచ్చింది. మరోపక్క తమిళ, మలయాళ భాషల్లో సినిమాలు చేసినా అమ్మడికి అక్కడ కూడా ఆశించిన క్రేజ్ రాలేదు. ఐతే తెలుగులో అనుపమకి మంచి ఫాలోయింగ్ ఉంది. అందుకే ఇక్కడ ఛాన్స్ ల కోసం అనుపమ ఇంట్రెస్ట్ గా ఉంటుంది. ఛాన్స్ లు తక్కువ అవ్వడం చేసిన సినిమాలు కూడా డిజప్పాయింట్ చేయడం వల్ల అనుపమని మన మేకర్స్ సైడ్ చేస్తున్నారు. లాస్ట్ ఇయర్ తమిళ్ లో డ్రాగన్, బిసన్ సినిమాలు చేసి సక్సెస్ అందుకుంది అనుపమ. సినిమాలు లేక ఖాళీగా.. ఐతే తెలుగులో మాత్రం పరదా, కిష్కిందపురి సినిమాలు చేసింది. బెల్లంకొండ కిష్కిందపురి కాస్త బెటర్ అనిపించినా కూడా అమ్మడికి నెక్స్ట్ ఛాన్స్ తీసుకురాలేదు. చివరగా తమిళ్ లో లాక్ డౌన్ సినిమా చేసిన అనుపమ ప్రస్తుతం చేతిలో సినిమాలు లేక ఖాళీగా ఉంది. తెలుగులో తనకు ఉన్న పాపులారిటీకి అవకాశాలు వచ్చే హోప్ ఉన్నా కూడా అమ్మడికి బ్యాడ్ లక్ కొనసాగుతుండటం వల్ల అవి రావట్లేదు. తమిళ్ లో అనుపమ చేస్తున్న సినిమాలకు మంచి రిజల్ట్ వస్తున్న కారణంగా అక్కడ ఆమెకు అవకాశాలు రావొచ్చు. ప్రస్తుతానికి అయితే తెలుగులో అనుపమకి అవకాశాలు లేవు కానీ మళ్లీ తిరిగి ఇక్కడ కూడా బిజీ అవ్వాలని చూస్తుంది అమ్మడు. కెరీర్ సెట్ రైట్ చేసుకునేందుకు ఒక భారీ తెలుగు ఆఫర్ కోసం చూస్తున్న అనుపమకి అలాంటి ఒక సినిమా పడాలని ఆమె ఫ్యాన్స్ కోరుతున్నారు. పరదా లాంటి ప్రయోగాత్మక సినిమా చేసినా కూడా.. అంతకుముందు కాస్త బొద్దుగా ఉండి తెలుగు ఆడియన్స్ ప్రేమను పొందిన అనుపమ మధ్యలో ఏమైందో ఏమో కానీ స్లిమ్ లుక్ తో షాక్ ఇచ్చింది. ఐతే ఆమె లుక్ మారిన తర్వాత తెలుగులో సరైన బ్రేక్ రాలేదు. వేరే భాషల్లో ఆఫర్లు అందుకుంటున్నా అనుపమని తెలుగు ఆడియన్స్ మాత్రం యాక్సెప్ట్ చేయట్లేదు. పరదా లాంటి ప్రయోగాత్మక సినిమా చేసినా కూడా అనుపమ ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. టాలీవుడ్ పక్కన పెడితే తమిళ్, మలయాళంలో కూడా ప్రస్తుతం అనుపమకి ఎలాంటి ఛాన్స్ రాలేదు. కెరీర్ లో మళ్లీ పుంజుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్న అనుపమ తిరిగి మళ్లీ ఫాం కొనసాగించాలని ఆమె ఫ్యాన్స్ కోరుతున్నారు. స్టార్ క్రేజ్ తగ్గిన ఒకటి రెండు ఫ్లాపులు పడిన తర్వాత మళ్లీ ఆ హీరోయిన్ లైం లైట్ లోకి రావాలంటే కాస్త టైం పడుతుంది. ఐతే అప్పటిదాకా అనుపమ తన ఫోకస్ తగ్గకుండా ప్రయత్నించాల్సి ఉంటుంది. ప్రేమం తో మెప్పించిన అనుపమ సౌత్ లో ఉన్న హీరోయిన్స్ లో తనకంటూ ఒక స్పెషాలిటీ తెచ్చుకోగా ప్రస్తుతం అమ్మడు మాత్రం కెరీర్ లో రిస్క్ ఫేస్ చేస్తుందని చెప్పొచ్చు.

## పవన్- సూరి చూపు ఆ హీరోయిన్ వైపా? ‘



‘ఏజెంట్‘ ఫ్లాప్ తో ఒక్కసారిగా సైలెంట్ అయిన దర్శకుడు సురేందర్ రెడ్డి మళ్లీ బౌన్స్ బ్యాక్ అయ్యే సీరియస్ ప్రయత్నంలో ఉన్నాడు. లాంగ్ గ్యాప్ తీసుకుని మరీ ఇటీవలే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో ప్రాజెక్ట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ కథ కోసమే సూరి చాలా కాలం పాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. హిట్ కంటెంట్ తోనే రావాలని మైండ్ లో బ్లైండ్ గా ఫిక్సై చేస్తోన్న ప్రాజెక్ట్ ఇది. రాకరాక పవన్ కళ్యాణ్ తో వచ్చిన అవకాశంతో గ్రాండ్ గా కంబ్యాక్ ఇవ్వాలని చూస్తున్నాడు. ఇప్పటికే ప్రాజెక్ట్ అధికారికంగా ప్రకటించారు. వచ్చే నెలలోనే రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలు పెట్టడానికి రెడీ అవుతున్నారు. ప్రస్తుతం నటీనటుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. అయితే ఇందులో పవన్ కళ్యాణ్ కి జోడీగా ఏ హీరోయిన్ ని ఎంపిక చేసారు? అన్నది ఇంత వరకూ వెల్లడించని సంగతి తెలిసిందే. దీంతో పవన్ తో ఛాన్స్ అందుకునే హీరోయిన్ ఎవరు? అంటూ నెట్టింట చర్చకు దారి తీస్తోంది. ఈ నేపథ్యంలో సూరి చూపు ‘ ఫౌజీ‘ బ్యూటీపై మళ్లినట్లు తెలిసింది. ఇమ్మాన్వీ ఇస్మైల్ ని తీసుకుంటే బాగుంటుందని టీమ్ తో చర్చిస్తున్నారుట. ఈ విషయం పవన్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారుట. ఈ విషయంలో తాను కల్పించుకోనని పాత్రకు ఎవరు సూటు వుతున్నారో? వారినే ఎంపిక చేయాల్సిందిగా చెప్పారుట. దీంతో హీరోయిన్ ఎంపిక పనంతా సూరిపైనే పడ్డట్లు తెలుస్తోంది. హీరోయిన్ల ఎంపిక విషయంలో సూరి యూనిక్ గానే ఉంటాడు. పాత్రకు సూటయ్యే వారినే ఎంపిక చేస్తాడు. అందుకోసం గ్రౌండ్ వర్క్ బాగానే చేస్తాడు. తొందరపడి ఎవర్ని పడితే వారిని తీసుకోడు. ఆయన గత సినిమా హీరోయిన్లను పరిశీలిస్తే ఈ విషయం అర్దమవుతుంది. ఇమేజ్ ఉన్న వారికంటే పాత్రకు సెట్ అయ్యే వారికే ప్రాధాన్యత ఇస్తాడు. ఆ తర్వాత ఇమేజ్ ను పరిగణలోకి తీసుకుంటాడు. ఈసారి కూడా అదే ప్రాసస్ లో ఎంపిక జరుగుతుంది. ఇమాన్వీ ఇప్పటికే పాన్ ఇండియా చిత్రం ‘ఫౌజీ‘లో ప్రభాస్ కి జోడీగా నటిస్తోంది.అమ్మడు వెరీ ట్యాలెంటెడ్. మంచి డాన్సర్ కూడా. వీటిని పట్టుకునే సూరి కూడా మూవ్ అవుతున్నట్లు తెలుస్తోంది. మరి ఈ ప్రచారంలో నిజా నిజాలు తేలాల్సి ఉంది. సూరి సినిమాకు ఇమాన్వీ మరో రకంగానూ ప్లస్ అవుతుంది. ‘ఫౌజీ‘ రిలీజ్ పవన్ సినిమా కంటే ముందే ఉంటుంది. ఆ సినిమా హిట్ అయితే ఆ క్రేజ్ పీకే సినిమాకు కలిసొస్తుంది. ఇప్పటికే ఇమ్మాన్వీ సోషల్ మీడియాలో ట్రెండింగ్ బ్యూటీ. ఒక్క డాన్స్ వీడియోతోనే నెట్టింట వైరల్ అయిన సంగతి తెలిసిందే.


## తీహార్ జైలుకు ‘కిక్2’ నటుడు ఏం జరిగింది?

ఈ మధ్య బాలీవుడ్ నటీనటులు, డైరెక్టర్లు, చివరికి క్యారెక్టర్ ఆర్టిస్ట్‌ల టైమ్ బాగాలేనట్టుంది. వరుస వివాదాల్లో చిక్కుకుంటూ వార్తల్లో నిలుస్తున్నారు. వరుస కాల్పుల ఘటనలతో సల్మాన్ ఖాన్, దిషా పటానీ, కంగన నరౌత్, రోహిత్ శెట్టి ఇప్పటికే వార్తల్లో నిలవగా తాజాగా మరో నటుడు రాజ్ పాల్ యాదవ్ నెట్టింట ట్రెండ్ అవుతున్నాడు. అయితే తను వార్తల్లో నిలిచింది చెక్ బౌన్స్ కేసులో కావడం గమనార్హం. గత కొంత కాలంగా రాజ్‌పాల్ యాదవ్ చెక్ బౌన్స్ కేసులో సతమతమవుతున్నాడు. తాజాగా ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు తీహార్ జైలు అధికారుల ముందు లొంగిపోయారు. ‘యుఫోరియా’ ఈ నెల 2నే సరెండర్ కావాలని న్యాయస్థానం ఇటీవల ఆదేశించగా..గడువు పెంచాలని నటుడు కోరారు. దానిని తప్పుపట్టిన హైకోర్టు లొంగిపోవాలని బుధవారం అదేశించింది. దీంతో కోర్టు ఆదేశాలనుసారం రాజ్‌పాల్‌యాదవ్ గురువారం సాయంత్రం లొంగిపోయారు. రాజ్‌పాల్ యాదవ్ చెక్ బౌన్స్ కేసులో ఇరుక్కోవడానికి కారణం ఏంటీ? అసలు అతని చుట్టూ ఏం జరిగింది? అని ఆరా తీస్తే ఆస్తికరమైన విషయాలు బయటికి వచ్చాయి. రాజ్‌పాల్ యాదవ్ ఆయన భార్యపై మురళీ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చెక్ బౌన్స్ కేసు పెట్టింది. తమ వద్ద తీసుకున్న అప్పు తిరిగి చెల్లించకపోగా..వారు ఇచ్చిన కొన్ని చెక్కులు బౌన్స్ అయ్యాయని సదరు సంస్థ ఫిర్యాదు చేసింది. ఢిల్లీ మెజిస్ట్రేట్ కోర్టు రాజ్‌పాల్ దంపతులను 2018లో తోషులుగా తేల్చి నటుడికి ఆరు నెలల జైలు శిక్ష విధించింది. 2019లో సెషన్స్ కోర్టు కూడా శిక్షను సమర్ధించింది. దీనిని సవాల్ చేస్తూ రాజ్‌పాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఈ శిక్షపై 2024లో తాత్కాలిక స్టే ఇస్తూ రాజీపడాలని సూచించింది. ఫిర్యాదు దారుడికి డబ్బు తిరిగి చెల్లిస్తానని నటుడు కోర్టుకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో తాజాగా తుది ఆదేశాలు జారీ చేసింది. రాజ్‌పాల్ యాదవ్ ‘హంగామా‘, షాదీసే పహెలే, భూల్ భులయ్యా, డ్రీమ్ గర్ల్ 2, బేబీజాన్ వంటి బాలీవుడ్ సినిమాల్లో నటించిచాడు. కమెడియన్‌గా తనదైన ముద్ర వేశాడు.



## చరణ్ నెక్స్ట్.. ‘మైత్రీ’ సౌండ్ లేదేంటి?

స్టార్ హీరో రామ్ చరణ్.. ఇప్పుడు పెద్ది మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. రూరల్ బ్యాక్ డ్రాప్ లో స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఆ సినిమా.. సమ్మర్ కానుకగా థియేటర్స్ లోకి రానుంది. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఆ మూవీ.. చరణ్ బర్త్ డే స్పెషల్ గా మార్చి 27వ తేదీన రిలీజ్ చేసేలా ప్లాన్ చేసుకున్నారు మేకర్స్. కానీ కొన్ని కారణాల వల్ల ఏప్రిల్ కు వాయిదా వేయగా.. చరణ్ కాస్త లేట్ గా థియేటర్స్ లో సందడి చేయనున్నారు. అయితే పెద్ది సినిమా సంగతి పక్కన పెడితే.. ఇప్పుడు చరణ్ నెక్స్ట్ ప్రాజెక్ట్ కోసం సోషల్ మీడియాలో నెటిజన్లు, సినీ ప్రియులు డిస్కస్ చేసుకుంటున్నారు. నిజానికి.. పెద్ది తర్వాత జీనియస్ డైరెక్టర్ సుకుమార్ తో వర్క్ చేయనున్నట్లు ఇప్పటికే అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చేసింది. ‘యుఫోరియా’ గతంలో చరణ్, సుకుమార్ కలిసి చేసిన రంగస్థలం మూవీ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో.. ఆ కాంబో రిపీట్ అవుతుందని ప్రకటన రాగానే అంతా భారీ అంచనాలు పెట్టుకున్నారు. మరో భారీ హిట్ పక్కా అని ఫిక్స్ కూడా అయిపోయారు. రంగస్థలం చిత్రానికి మించిన కథనంతో సినిమా ఉంటుందని.. కంప్లీట్ మాస్ జోనర్ లో మూవీ ఉండనుందని ఎక్స్పెక్ట్ చేస్తున్నారు. కానీ సినిమా షూటింగ్ సహా మిగతా విషయాలపై ఎలాంటి అప్డేట్ రాకపోవడంపై ఇప్పుడు డిస్కస్ చేసుకుంటున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మించనున్న చరణ్–సుక్కూ మూవీ చిత్రీకరణ సమ్మర్ లో మొదల్వవనుందని వార్తలు వస్తున్నాయి. అందుకు ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయని తెలుస్తోంది. కానీ అఫీషియల్ గా మాత్రం ఎలాంటి అప్డేట్ లేదు.అయితే ప్రస్తుతం మైత్రీ మూవీ మేకర్స్.. తమ బ్యానర్ పై రూపొందుతున్న చిత్రాలతో బిజీ బిజీగా ఉంది. ఇప్పుడు అనేక సినిమాలను నిర్మిస్తోంది. వాటి రిలీజ్ లు, ప్రమోషన్స్, ప్రొడక్షన్ వర్క్స్ తో తీరిక లేకుండా గడుపుతోంది. అందుకే ప్రకటన ఇవ్వలేదని టాక్ వినిపిస్తోంది. మే నెలలో పూజా కార్యక్రమాలు నిర్వహించి.. రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టనున్నట్లు తెలుస్తోంది. కాగా.. వచ్చే నెల చివరి కల్లా చరణ్ పెద్ది మూవీ షూటింగ్ ను పూర్తి చేయనున్నారట. ఆ తర్వాత ప్రమోషన్స్ లో పాల్గొనున్నారు. అనంతరం చిన్న గ్యాప్ తీసుకుని.. సుకుమార్ మూవీతో బిజీ అవ్వనున్నారని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే స్టోరీ వర్క్ పూర్తి చేసిన సుక్కూ.. ప్రీ ప్రొడక్షన్ పనులపై ఫోకస్ చేసినట్లు సమాచారం. ఏదేమైనా అనౌన్స్మెంట్ నుంచి భారీ అంచనాలు క్రియేట్ అవ్వడంతో.. అందుకు తగ్గట్లే సినిమాను గ్రాండ్ గా రూపొందించాలని మేకర్స్ ఇప్పటికే ఫిక్స్ అయ్యారట. అన్ని జాగ్రత్తలు తీసుకుని బ్లాక్ బస్టర్ హిట్ అందుకోవాలనే ప్లాన్ లో ఉన్నారని టాక్. మరి చరణ్, సుకుమార్ ప్రాజెక్ట్ ఎప్పుడు స్టార్ట్ అవుతుందో వేచి చూడాలి.





Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications**, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications**, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**